మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి | సోమవారం | 06-10-2025 | సంపుటి : 14 | సంచిక :120 | పేజీలు :8 | వెల : 3 రూ
RangaReddy | Monday | 06-10-2025 | Volume :14 | Issue:120 | Pages:8 | Cost : 3

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో రేపు విచారణ..

## సిద్ధమైన ప్రభుత్వం



హైదరాబాద్, అక్టోబర్ 05 (నమస్తే హైదరాబాద్) బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టులో రేపు(సోమవారం) విచారణ జరగనుంది. సుప్రీంకోర్టులో తమ వాదనలు బలంగా వినిపించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. తెలంగాణ ప్రభుత్వం తరపున సింగ్వి, దవే వాదనలు వినిపించనున్నారు. ఇద్దరు న్యాయవాదులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఇప్పటికే మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ ఢిల్లీ ప్రయాణం అయ్యారు.కాగా, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత బిల్లును గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఇలాంటి సమయంలో తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ వేశారు.
ఆ పిటిషన్‌పై రేపు విచారణ జరగనుంది. సుప్రీంకోర్టు ఈ రిజర్వేషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఉత్కంఠ నెలకొంది. తెలంగాణ ప్రభుత్వం ఎలాగైనా తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేసి తీరాలన్న కసితో ఉంది. బలంగా తమ వాదనలు వినిపించి కేసు గెలిచే ప్రయత్నాలు చేస్తోంది.

## స్థానిక సంస్థల ఎన్నికలు

# ఆగేనా..? సాగేనా?!

- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఉత్కంఠ
- నేడు సుప్రీం కోర్టు తీర్పు.. ఎల్లుండి హైకోర్టులో విచారణ
- కోర్టులు అడ్డు చెబితే రిజర్వేషన్లు మారే అవకాశం
- ఇప్పటికే 42శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానాలు ఖరారు
- కొందరికి సంతృప్తి.. చాలా చోట్ల సీనియర్ నేతల అసంతృప్తి




వరంగల్ అక్టోబర్ 05 (నమస్తే హైదరాబాద్)స్థానిక సంస్థల ఎన్నికలపై ఉత్కంఠ నెలకొంది. ఒకవైపు ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటికీ ఎన్నికలు జరుగుతాయా..? కోర్టు జోక్యంతో వాయిదా పడుతాయా..? రిజర్వేషన్లు మారుతాయా..? అనే ఉత్కంఠ నేతల్లో నెలకొంది. బీసీలకు ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవోను సవాల్ చేస్తూ పలువురు సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయించటంతో ఎన్నికలపై అనిశ్చితి కొనసాగుతోంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలో అన్ని స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు ఖరారు చేసి, ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. అయితే 42శాతం రిజర్వేషన్లపై అభ్యంతరం వ్యక్తం చేస్తే.. ప్రస్తుత రిజర్వేషన్లు తారుమారయ్యే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. బీసీ సీట్లు తగ్గటంతో పాటు జనరల్ సీట్లు మరిన్ని పెరిగే అవకాశం ఉంది. రిజర్వేషన్లు కలిసి రాక అసంతృప్తితో ఉన్న ఆశావహులు.. కోర్టు తీర్పుపై ఆశగా ఎదురుచూస్తున్నారు.

### రిజర్వేషన్ల ఖరారుతో జోష్

స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించింది. తొలి విడత పరిషత్ ఎన్నికల కోసం ఈ నెల 9వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 75 జడ్పీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. వీటితో పాటు 764 ఎంపీటీసీలు, 1,653 గ్రామపంచాయతీలు, 14,786 వార్డులకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. దీంతో బీసీలకు భారీ సంఖ్యలో పోటీ అవకాశం ఏర్పడింది. దీంతో గ్రామాలు, మండలస్థాయిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కొత్తగా ఖరారైన రిజర్వేషన్లతో ఆశావహులు చాలామంది అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి తామే అభ్యర్థులమనే ప్రచారం చేసుకుంటున్నారు. ఇప్పటికే గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు ఎవరనే చర్చ ప్రజల్లో మొదలైంది. ఎవరెవరు బరిలో ఉంటన్నారు..? ఎవరు గెలిచే అవకాశాలున్నాయని ఆరా తీస్తున్నారు. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. అభివృద్ధి, సంక్షేమం పేరుతో కాంగ్రెస్ ఓటర్లకు వల వేసేలా వ్యూహ రచన చేస్తుంటే.. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, కాంగ్రెస్ బాకీ కార్డు పేరుతో బీఆర్ఎస్ ప్రజల్లోకి వెళుతోంది.

### అభ్యర్థుల వేట

స్థానిక ఎన్నికలపై దృష్టిపెట్టిన కాంగ్రెస్ పార్టీ.. జడ్పీటీసీ స్థానానికి పోటీ పడే ముగ్గురు పేర్లతో అభ్యర్థుల జాబితాను ఇప్పటికే అధిష్ఠానానికి పంపించారు. ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులను జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేల సమక్షంలో ఎంపిక చేయనున్నారు. మరోవైపు వర్ధన్నపేట, పాలకుర్తి, భూపాలపల్లి, నర్సంపేట, పరకాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో బీఆర్ఎస్ నేతలు పంచాయతీ, వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి గులాబీ శ్రేణుల్లో జోష్ నింపేలా ప్రచారం చేస్తున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆరు జడ్పీలు బీఆర్ఎస్ ఖాతాలోనే ఉన్నాయి. వాటిలో మెజారిటీ జడ్పీ పీఠాలను కైవసం చేసుకోవాలని గులాబీ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఇక బీజేపీ సైతం అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టింది. మూడు ప్రధాన పార్టీలు స్థానిక సంస్థల్లో సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నాయి. మరోవైపు ఆశావహులు గ్రామాల్లో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగల్లో రాజకీయ ఉనికి చాటుకునే దిశగా వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. అయితే ఈ రిజర్వేషన్లు ఉంటాయా..? ఉండవా..? అన్న దానిపై స్పష్టత లేకపోవడం ఆశావహులను ఉత్కంఠకు గురిచేస్తున్నాయి. ఓ వైపు తాము బరిలో ఉంటామనే సంకేతాలు ఇస్తూనే.. ఖర్చుల విషయంలో చాలామంది వెనుకడుగు వేస్తున్నారు. పోటీదారులు దసరా దావత్‌లకు దూరంగానే ఉంటూ రాజకీయం నడిపినట్లుగా అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి.

### రిజర్వేషన్ల ఝలక్

పదేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో చాలామంది ద్వితీయ శ్రేణి నేతలు తమ అదృష్టాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో పరీక్షించుకునేందుకు ఆరాటపడుతున్నారు. ఈ క్రమంలో రిజర్వేషన్లు ఆశావహుల ఆశలపై నీళ్ల

2లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై హరీష్ రావు కీలక వ్యాఖ్యలు..



హైదరాబాద్, అక్టోబర్ 05 (నమస్తే హైదరాబాద్) జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఓడితే.. రేవంత్ రెడ్డి కుర్చీ నుంచి దిగిపోడని పేర్కొన్నారు. బీఆర్ఎస్ గెలిస్తే.. నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత రికార్డ్ మెజారిటీతో గెలవనున్నారని ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చకు సిద్ధమని హరీష్ రావు సవాల్ విసిరారు. అసెంబ్లీ నిర్వహించమంటే సీఎం రేవంత్ రెడ్డి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ నిర్వహిస్తే.. రేవంత్ రెడ్డిని గల్లా పట్టుకుని నిలదీస్తామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు హరీష్. మందిని ముంచి రేవంత్ రెడ్డి వేల కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఓటుకు వేల రూపాయలు ఇవ్వబోతుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎంత ఇచ్చినా తీసుకుని.. ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయాలని హరీష్ రావు పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ దోచుకుంటే..

## మిగిలింది కాంగ్రెస్ దోచుకుంటోంది



సంగారెడ్డి: అక్టోబర్ 05 (నమస్తే హైదరాబాద్) జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ నేతృత్వంలో ఆందోల్ మండలం సంగుపేట వద్ద ఓ ఫంక్షన్ హాల్లో అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేత చంటి ప్రభుతోపాటు చంటి దేవిక బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడారు..రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని రామచందర్ రావు కోరారు. వర్షాలతో పంట నష్టం వాటిల్లితే రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వెయ్యలేదని ఆరోపించారు. రైతులను ఆదుకోలేదని విమర్శించారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అమలు కానీ హామీలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వంతోనే సాధ్యమైందని తెలిపారు. ప్రకృతి వనాలు, స్మశానవాటికలు కేంద్ర

2లో

## రాజీనామా చేయట్లే...

అక్టోబర్ 05 (నమస్తే హైదరాబాద్) ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా చేస్తున్నట్లు సోషల్ మీడియాల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా.. ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని దానం నాగేందర్ ఖండించారు. రాజీనామా ప్రచారం వాస్తవం కాదని స్పష్టం చేశారు. తానంటే గిట్టనివాళ్లు బురద చల్లుతున్నారని ఆరోపించారు. రాజీనామా అనే ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని ఆయన వెల్లడించారు. ఇవాళ (ఆదివారం) ఉదయం నుంచి దానం నాగేందర్ తన పదవికి రాజీనామా చేస్తున్నారని నెట్టింట జోరుగా ప్రచారం జరిగింది. పార్టీ ఫిరాయింపుల అంశంపై అసెంబ్లీ స్పీకర్ విచారణ చేస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా చేయబోతున్నారని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో స్పందించిన దానం నాగేందర్ ప్రచారాన్ని ఖండించారు.





## ‘స్వశక్తి’ చీరలతో భరోసా..

హైదరాబాద్, అక్టోబర్ 05 (నమస్తే హైదరాబాద్)సిరిసిల్ల నేతన్నలకు ప్రభుత్వం అందిస్తున్న వస్త్ర ఉత్పత్తి ఆర్డర్లు ఉపాధి భరోసానిస్తున్నాయి. కాలంతో పోటీ పడలేక మరమగ్గాల మధ్యనే బతుకులు వెళ్లదీస్తున్నారు. నిత్యం ఆకలి చావులు, ఆత్మహత్యలు చవిచూసిన సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరలు.. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో స్వశక్తి చీరల ఆర్డర్లు నేతన్నలకు బతుకు భరోసా కల్పించాయి. ఇందిరా మహిళా శక్తి పథకంలో తెలంగాణ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలకు

2లో

# ఆగేనా.. సాగేనా?!

చల్లాయి. ప్రధానంగా జనరల్, బీసీ కోటాలో పాగా వేయాలని ఆశించిన నేతలకు జడ్పీ చైర్మన్ పదవులు మింగుడు పడటం లేదు. ములుగు జిల్లాకు సంబంధించిన ఓ కీలక నేత జడ్పీ చైర్మన్ పదవిపై కన్నేశారు. అయితే అనూహ్యంగా ఎస్టీ మహిళకు ములుగు జడ్పీ పీఠం రిజర్వుడు కావటంతో సదరు నేతలకు ఆశాభంగం కలిగింది. హనుమకొండ జడ్పీ పీఠంపై కూడా కాంగ్రెస్, బీఆర్ఎసలో కీలక నేతలు కన్నేశారు. అయితే ఎస్సీ మహిళకు హనుమకొండ జడ్పీ పీఠం రిజర్వుడు కావటంతో సదరు నేతలు నిరాశకు గురయ్యారు. వరంగల్, జనగామ జడ్పీ చైర్మన్‌లు కూడా రిజర్వేషన్ కోటాలో పోవటంతో ఎన్నో ఏళ్లుగా ఆశతో ఉన్న నేతలకు రిజర్వేషన్లు ఝలక్ ఇచ్చాయి. ఇలా జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు కూడా రిజర్వేషన్లు కలిసి రాకపోవటంతో అనేక మంది ఆశావహులు మానసికంగా కుంగిపోతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ 42శాతం రిజర్వేషన్లపై కొందరు కోర్టును ఆశ్రయించటంతో ఆశావహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఏదైనా జరిగుతే తమకు అనుకూలంగా రిజర్వేషన్లు మారుతాయనే ఆశతో కొందరు నేతలు ఉన్నారు. మరోవైపు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించిన క్రమంలో కేవలం భూపాలపల్లి జడ్పీ చైర్మనే బీసీలకు కేటాయించారు. ఆరు జడ్పీల్లో కేవలం ఒక్క స్థానమే కేటాయించారని బీసీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**కోర్టు తీర్పుపై ఉత్కంఠ**

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇటీవల జీవో విడుదల చేసింది. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీలకు 27శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. వీటికి 42 శాతం బీసీ రిజర్వేషన్లు కలిపితే 69 శాతం రిజర్వేషన్లు అవుతాయి. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు 50శాతం మించకూడదని గతంలో సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సోమవారం సుప్రీంకోర్టులో తెలంగాణలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై విచారణ జరుగనుంది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందో అనే ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత పరిస్థితుల్లో పెంచిన రిజర్వేషన్లకు కోర్టు బ్రేకులు వేస్తే ఎలా అనే చర్చ నడుస్తోంది. తీర్పును మరో తేదీకి వాయిదా వేస్తే.. తుది తీర్పు వచ్చే దాకా ప్రభుత్వం ఎదురుచూడక తప్పదని మరికొందరు పేర్కొంటున్నారు. ఒక వేళ కోర్టులో కేసు పెండింగ్ ఉండగానే ఎన్నికలకు వెళ్తే.. ఆ ఎన్నికలు సైతం కోర్టు రద్దుచేయొచ్చని, మహారాష్ట్రలో ఇలాంటి సంఘటనే జరిగిందని బీజేపీ నేత, ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుపై రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది. సాంకేతికంగా సాధ్యం కాకుంటే ఇటీవల ఖరారైన రిజర్వేషన్లు మారడం తప్పనిసరిగా కనిపిస్తోందనే ప్రచారం ఉంది. ఒకవేళ ఇదే జరిగితే బీసీలకు మళ్లీ పాత రిజర్వేషన్లే దిక్కయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు అమలు చేయవచ్చననే ప్రచారం కూడా జరుగుతోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలపై కోర్టు తీర్పు ప్రభావం ఉండటంతో అందరి దృష్టి సోమవారం సుప్రీంకోర్టు, 8వ తేదీన హైకోర్టు ఇచ్చే తీర్పులపై ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.


## బీఆర్ఎస్ దోచుకుంటే.. మిగిలింది కాంగ్రెస్ దోచుకుంటోంది

ప్రభుత్వ నిధులతోనే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని రామచందర్ రావు ఆరోపించారు. గత పది సంవత్సరాల్లో ఉన్నదంతా బీఆర్ఎస్ దోచుకుంటే మిగిలింది ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటుందని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలపై రాజకీయం చేస్తోందని ఫైర్ అయ్యారు. బీసీల సంక్షేమాన్ని చూడడం లేదని మండిపడ్డారు. బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించింది ప్రధాని నరేంద్ర మోదీ అని చెప్పుకొచ్చారు. బిల్లులు రాక బీఆర్ఎస్ హయాంలో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే తీరు కొనసాగుతోందని విమర్శించారు. ఏ హక్కుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ఓటు అడుగుతున్నారో ప్రజలకు చెప్పాలని బీజేపీ చీఫ్ రామచందర్ రావు ధ్వజమెత్తారు.

## అమ్మవారి నిమజ్జన మహోత్సవం లో పాల్గొన్న సతీష్ అరోరా

**కూకట్పల్లి ( నమస్తే హైదరాబాద్) :**కె పి హెచ్ బీ కాలనీ ఫోర్త్ ఫేస్ లో శివదళ్ యువసేన వారు దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారు శరనావరాత్రులు పూర్తి చేసుకొని నిమజ్జనం మహోత్సవ కార్యక్రమానికి పూజా చేసి కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం లోని ప్రజలందరికీ అమ్మవారి కృపతో ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజేష్ రాయ్, విశ్వనాథ్, ఏ వి కె కృష్ణ, వినయ్, శివ, అనిల్, బాలు, తదితరులు పాల్గొన్నారు.






# ‘స్వశక్తి’ చీరలతో భరోసా..

ప్రతి సంవత్సరం రెండు చీరలు అందించే విధంగా నిర్ణయించారు. ఆ మేరకు నేతన్నలకు చేతినిండా పని కలిగే విధంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు చీరల ఉత్పత్తి ఆర్డర్లను ఇచ్చారు. బతుకమ్మ పండుగకు స్వశక్తి మహిళలకు చీరలు అందించే దిశగా ఏర్పాట్లు చేసినా పూర్తిస్థాయిలో చీరలు ఉత్పత్తి కాకపోవడంతో వాయిదా పడినట్లు సమాచారం. సిరిసిల్లలో చీరల ఉత్పత్తిని గత ఆగస్టు 15లోగానే పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినా పూర్తి కాకపోవడంతో సెప్టెంబరు 30 వరకు పొడిగించిన ఆ గడువు కూడా ముగిసింది. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్లు సిరిసిల్లలో మరమగ్గాలపై వస్త్ర ఉత్పత్తి చివరి దశకు చేరుకోవడంతో స్వశక్తి మహిళలకు చీరలు అందించే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సోమవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క బతుకమ్మ చీరల ఉత్పత్తిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించనున్నారు.

**మరమగ్గాల కార్మికులకు చేతి నిండా పని..**

సిరిసిల్ల మరమగ్గాల కార్మికులకు చేతినిండా ఉపాధి కలుగుతుందనే ఆలోచనతో చీరల ఉత్పత్తి ఆర్డర్లను అందించారు. నాణ్యతలో ఎలాంటి తేడా రాకుండా పలు చర్యలు తీసుకున్నారు. స్వశక్తి మహిళకు డ్రెస్ కోడ్‌గా ఉండే విధంగా ఉత్పత్తి చేసిన చీరలను పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఉత్పత్తి చేసిన వస్త్రాన్ని ప్రాసెసింగ్, ప్రింటింగ్ పూర్తిచేసి వివిధ జిల్లాల్లోని గోదాముల్లో నిల్వ చేస్తున్నారు. మహిళలకు అందించే స్వశక్తి చీరను సిరిసిల్లలో ఆగస్టులో చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఆర్డర్లు అందించే ముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిజైన్లు పరిశీలించి ఖరారు చేశారు. గత ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల ఆర్డర్లు 2017 నుంచి 2023 వరకు ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బతుకమ్మ చీరల్లో నాణ్యత లేదని నిలిపివేసింది. ప్రభుత్వం నుంచి ఆర్డర్లు లేకపోవడంతో వస్త్ర పరిశ్రమ ఒక్కసారిగా సంక్షోభంలో కూరుకుపోయింది. నేతన్నల ఆత్మహత్యలు, కార్మిక సంఘాల ఆందోళనలు, అనేక విషాద సంఘటనల మధ్య ప్రభుత్వం మళ్లీ సిరిసిల్ల నేతన్నల ఉపాధిని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన చీరలను ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా స్వశక్తి సంఘాల మహిళలకు డ్రెస్ కోడ్‌గా ఉండే విధంగా నాణ్యమైన చీరలను ఉత్పత్తి చేయడానికి నిర్ణయించింది. ఇందులో భాగంగా సిరిసిల్ల మరమగ్గాల కార్మికుల పని కల్పించే దిశగా ఆర్డర్లను ఇవ్వడంతో కార్మికులకు నిరంతరంగా ఉపాధి కలుగుతుందని భరోసా వచ్చింది.

**3.17 కోట్ల మీటర్ల ‘స్వశక్తి’ బట్ట ఉత్పత్తి..**

స్వశక్తి మహిళలకు ఏడాదికి రెండు చీరలు ఇచ్చే విధంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆర్డర్లు ఇచ్చారు. మొదటి విడతగా ఈ సంవత్సరం జనవరి, మార్చి మాసంలో 4.30 కోట్ల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్లు రావడంతో మరగ్గాల చప్పుళ్లు మళ్లీ నిరంతరం వినిపిస్తున్నాయి. సిరిసిల్ల మరమగ్గాలపైన 1.30 కోట్ల మీటర్ల చీరల ఉత్పత్తి జరుగుతోంది. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో కార్మికుల కొరత తీవ్రంగా ఉండడంతో స్వశక్తి చీరలు ఉత్పత్తి మొదట్లో వేగంగా జరగలేదు. తరువాత ఉత్పత్తి లక్ష్యం దిశగా వేగం పుంజుకుంది. గతంలో బతుకమ్మ చీరల ఉత్పత్తి కోసం తెలంగాణలోని వరంగల్, జగిత్యాల, నల్లగొండ, వికారాబాద్ లాంటి జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా నేత కార్మికులు సిరిసిల్లకు వచ్చి ఉపాధి పొందారు. బతుకమ్మ చీరలు ఉత్పత్తి ఆర్డర్లు రాకపోవడంతో కార్మికులు మహారాష్ట్రలోని బీవండి, షోలాపూర్, గుజరాత్‌లోని సూరత్ వంటి ప్రాంతాలకు వెళ్లారు. మరికొందరు ఇతర పనుల్లో స్థిరపడ్డారు. దీంతో స్వశక్తి చీరల ఉత్పత్తి ఇబ్బందికరంగా మారింది. సిరిసిల్లలో దాదాపు 30వేల వరకు మరమగ్గాలు ఉన్నాయి. ఇందులో జియోట్యాగింగ్ చేసిన మరమగ్గాలు 27 వేల వరకు ఉన్నాయి. ఇందులో స్వశక్తి చీరల ఉత్పత్తి 131 మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ(మ్యాక్స్)ల ద్వారా 9600 మరమగ్గాలపైన ఉత్పత్తి జరుగుతోంది. ఇప్పటివరకు 4.30కోట్ల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్‌లో 3.17 కోట్ల మీటర్లు ఉత్పత్తి జరిగింది. మరో వారం రోజుల్లో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోనున్నారు.

## పెద్ద కొట్టే కార్పొరేషన్ కమిటీ - ఏకగ్రీవంగా ఎన్నిక





**హనుమకొండ, బ్యూరో/అక్టోబర్ 5 (నమస్తే హైదరాబాద్):**పెద్ద కొట్టే పాలి వారిలో ఐక్యతా వాతావరణంలో కార్పొరేషన్ కమిటీ ఎన్నికలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఎలాంటి విభేదాలు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికలు పూర్తవడం విశేషం. గ్రామ పెద్దలు, యువత పాల్గొని ఎన్నికలను విజయవంతం చేశారు.

అధ్యక్షుడిగా కొట్టే ఏసేబు (తండ్రి ఎల్లయ్యా)

ఉపాధ్యక్షులుగా కొట్టే సుధాకర్ (తండ్రి వెంకటేశం), కొట్టే దయాకర్ (తండ్రి కనకయ్యా), కొట్టే జ్ఞానోదర్ (తండ్రి జార్జి)

కమిటీ సభ్యులు

కొట్టే ప్రభాకర్ (తండ్రి కొమరయ్య%-%టెంట్ హౌస్), కొట్టే రవీందర్ (తండ్రి జీవయ్యా), కొట్టే బాబు (తండ్రి కొమరయ్యా), కొట్టే బాబు (తండ్రి ఏలియా), కొట్టే మల్లయ్య (తండ్రి ఏసేబు), కొట్టే సత్యానందం (తండ్రి పురుషోత్తం), కొట్టే విజయభాస్కర్ (తండ్రి బాబు), కొట్టే రవి (తండ్రి ఏసేబు), కొట్టే దామోదర్ (తండ్రి సంజీవ), కొట్టే సుధాకర్ (తండ్రి ఇసాక్), కొట్టే ప్రభాకర్ (తండ్రి వీరయ్యా).

గౌరవ అధ్యక్షులు

కొట్టే థాన్సన్ (తండ్రి రాజయ్యా), కొట్టే ప్రవీణ్ (తండ్రి మాణిక్యం), కొట్టే ప్రవీణ్ (తండ్రి బాబు).

యూత్ కమిటీ

అధ్యక్షుడు %-% కొట్టే రాజు (తండ్రి భాస్కర్)

ఉపాధ్యక్షులు %-% కొట్టే బిక్షపతి (తండ్రి దాస్), కొట్టే ప్రవీణ్ (తండ్రి సత్యానందం).

సలహా కమిటీ

కొట్టే ఎలెస్టర్ (తండ్రి హుస్సేన్), కొట్టే రవీందర్ (తండ్రి మాణిక్యం%-%ఎల్ఐసి), కొట్టే శ్రీనివాస్ (తండ్రి యోసేపు), కొట్టే సుధాకర్ లెనిన్ (తండ్రి దేవదాస్), కొట్టే గణేష్ (తండ్రి ఇస్సాక్), కొట్టే అశోక్ (తండ్రి థాన్సన్), కొట్టే స్వామి (తండ్రి కొమరయ్య%-%బిహెచ్ఇ ఎల్), కొట్టే రమేష్ (తండ్రి జీవయ్యా).

కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు ఏసేబు మాట్లాడుతూ %-%“పెద్ద కొట్టే కుటుంబ అభివృద్ధి, ఐక్యత, సేవా కార్యక్రమాల కోసం ఈ కమిటీ బలమైన వేదికగా నిలుస్తుంది. అందరి సహకారంతో సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తరింపజేస్తాం” అన్నారు.

## కూకట్ పల్లి నియోజకవర్గంలో బండి రమేష్ ప్రభంజనం ఆరంభం



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో వారం రోజుల క్రితం అత్యంత కీలకమైన వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు జరిగే భరత్ నగర్ కాలనీలో 28 సెప్టెంబర్ 2025 నాడు జరిగిన కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి అత్యధిక ఓట్లతో కాలనీ అధ్యక్షులుగా ప్రత్యర్థి పార్టీ (బీఆర్ఎస్) సమీప అభ్యర్థి (కూకట్ పల్లి ఎమ్మెల్యే అండదండలు కలిగిన బీఆర్ఎస్ నాయకుడు) అయిన భిక్షపతి మీద గెలుపొందారు.

ఈ సందర్భంగా నిన్న భరత్ నగర్ కాలనీలో జరిగిన అసోసియేషన్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గ



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కమిటీ అద్యక్ష ఉపాధ్యక్షుల మరియు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు .

ప్రమాణ స్వీకారం తరువాత ఆయన నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు స్థానిక ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రజలు చెడును వదిలి మంచి వైపు అడుగులు వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న తరుణంలో తెలంగాణ రాష్ట్రం గత పది సంవత్సరాలుగా చూడని అభివృద్ధి కేవలం రెండు సంవత్సరాల కాలంలో చూస్తున్న విషయం ప్రజలు గ్రహించి కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన అన్నారు.రాష్ట్రంలో రైతులు, కర్షకులు, కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు స్వేచ్ఛాపూర్వక వాతావరణంలో జీవిస్తున్నారని అన్ని కులాలు మతాల వారికి సామాజిక న్యాయం జరుగుతుందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీ వాసులు పలు రంగాల ముఖ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## గురుదేవుడు జలగం రఘువీరుడికి ఘన సన్మానం

**(నమస్తే హైదరాబాద్)** ఈరోజు అంతర్జాతీయ( ప్రపంచ) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జలగం రఘువీర్ కి వారు చేసిన సేవలకు గుర్తించి వెలుమ సంక్షేమ సంఘం- ఉమ్మడి వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది వారు గత 29 సంవత్సరాలుగా ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులుగా సీతానగరం, నల్లబెల్లి, ఉప్పరపల్లి, గొర్రె కుంట, లేబర్తి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థులను తన ప్రతిభాపాటవాళ్ళతో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్ది , ప్రభుత్వ తరపున జిల్లా,2023 లో రాష్ట్ర స్థాయి ఉత్తమ వ్యామ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొంది బాలికల బందుగా కీర్తి గడించాడు

ఈ కార్యక్రమంల వెలుమా సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ నడిపెల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగ శ్రీ ఎన్. రవి అడిషనల్ కలెక్టర్ భూపాల్ పల్లి గారు, మట్టపల్లి సంపత్ రావు సీఈవో ములుగు గారు, ప్రధాన కార్యదర్శి కాకులమర్రి ప్రవీణ్ కుమార్ గారు, కోశాధికారి సిద్దూరి స్వామి రావు గారు, వెలుమా సహకార సంఘం ట్రైసిటీ అధ్యక్షులు పిన్నింటి వెంకటేశ్వరరావు, జలగం రంజిత్, భారతి విద్యా భవన్ సంస్థల అధినేత బుచ్చి బాబు గారు ఎక్స్ సర్పంచ్ దుగ్యాల మాధవరావు గారు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు



# దేవరుప్పుల గ్రామ సర్పంచ్ బరిలో పెద్ది కృష్ణమూర్తి గౌడ్



**దేవరుప్పుల, సెప్టెంబర్ 05(నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయం చట్టపరమైన వివాదానికి దారితీసింది.ఇదే సమయంలో రిజర్వేషన్లపై హైకోర్టులో కూడా ఇప్పటికే విచారణ జరుగుతోంది.రిజర్వేషన్లు 50శాతం మించకూడదని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆధారంగా చూపుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగానికి విరుద్ధమని పిటిషన్ పేర్కొంది.ఈ నెల 8న హైకోర్టు ఈ అంశంపై తీర్పు ఇవ్వనుంది.హైకోర్టు తీర్పు తర్వాత సుప్రీంకోర్టు విచారణకు దిశా నిర్దేశం అవుతుందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి.ఒకవేళ రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికలలో దేవరుప్పుల గ్రామ సర్పంచ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పెద్ది వర్గం కోరిక మేరకు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ బరిలో దిగుతారని ఆ వర్గం నాయకులు తెలిపారు.అదేవిదంగా పెద్ది వర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థులుగా దేవరుప్పుల ఎంపీటీసీ బరిలో చిలుకూరు నర్సయ్య,తోటకూరి రమేష్ పోటీపడుతున్నారు.ఇద్దరిలో ఒకరిని తొమ్మిదో తేదీన ప్రకటిస్తామని పెద్ది కృష్ణమూర్తి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గొడిశాల శ్రీనివాస్, కారు పోతుల యాకన్న, మాజీ మండల యూత్ అధ్యక్షుడు అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ దేవీ నవరాత్రి ఉత్సవ శోభాయాత్ర లో పాల్గొన్న కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



**ఉప్పల్, అక్టోబర్ 5 ( నమస్తే హైదరాబాద్)** హబ్సిగూడా డివిజన్ హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ -1 కాకతీయ కాలనీ సాయిబాబా ఆలయం,నవరాత్రి ఉత్సవ కమిటీ 30 వ సంవత్సరాల వేడుకలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొని శోభాయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సాయిబాబా ఆలయం నవరాత్రి ఉత్సవ కమిటీ గత 30 సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా), హబ్సిగూడా డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న , ఉత్సవ కమిటీ సభ్యులు శివరాజ్ , ధర్మరాజు, సాయి, విశాల్, కిరణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు,

## నిరాహార దీక్షలు విజయవంతం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ




**ఉప్పల్, అక్టోబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నుంచి నారపల్లి వరకు చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ ఫ్లైఓవర్ పనులను వెంట నే పూర్తి చేయాలని కోరుతూ అక్టోబర్ 6న సోమవారం మేడ్చల్ జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రధాన రహదారి యజమానులకు, మార్కెట్ షాపు యజమానులకు కరపత్రాలను పంపిణీ చేసి మద్దతు ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నట్లు చెబుతున్నారని, పనులు సాగడం లేదన్నారు. అస్తవ్యస్థంగా ఉన్నరోడ్డు కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపా రు. దీనికి నిరసనగా ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ సిపిఎం కార్యదర్శి జె. వెంకన్న, రాజు, మురళీమోహన్, జె. పట్టాభి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మారథాన్ రన్నర్ చాలమలశెట్టి నాగభూషణం రావు ని అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, అక్టోబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** 74 ఏళ్ల వయసులో అమెరికాలోని బోస్టన్ లో జరగనున్న 130వ అంతర్జాతీయ బోస్టన్ మారథాన్ రేసుకు అర్హత సాధించిన మల్లాపూర్ వాస్తవ్యుడు చాలమలశెట్టి నాగభూషణం రావు ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా నాగభూషణం ని శాలువతో సత్కరించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ 74 ఏళ్ల వయసులో కూడా అర్హత సాధించడం ధ్వారా యువతకు స్ఫూర్తినిచ్చారని, వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.
అంతర్జాతీయ వేదికల పైన భారత దేశం తరపున మరిన్ని మారథాన్ రేసు పోటీల్లో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్, మహేందర్ రెడ్డి, చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, కుంటి కృష్ణ, ధర్మారెడ్డి, అల్లాడి కృష్ణ యాదవ్, యాకుబ్ రెడ్డి, ఉస్మాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ ప్రోగ్రామింగ్‌లో ఖమ్మం యువతి సత్తా.. ప్రధాని చేతుల మీదుగా అవార్డు



**నమస్తే హైదరాబాద్ :** ఖమ్మం జిల్లా రూరల్ మండలం ఆరెంపులకు చెందిన యువతి తాళ్లూరి పల్లవి ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఆర్టిపిషియల్ ఇంటలీజెన్స్ ప్రొగ్రామింగ్ అసిస్టెంట్‌విభాగంలో సత్తా చాటి ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని ఈ అవార్డును అందించారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దీనిలో బాగంగానే అత్యుత్తమ నైపుణ్యం కనపరిచిన పలు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. ఇందులో బాగంగానే ఆర్టిపిషియల్ ఇంటలీజెన్స్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్ గా ఎన్నికైన తాళ్లూరి పల్లవికి ప్రధాని నరేంద్ర మోదీ తన చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. ఈసందర్భంగా పల్లవి తల్లిదండ్రులు తాళ్లూరి రవి, అజిత అనందం వ్యక్తం చేశారు. జిల్లా యువతి టాపర్ గా నిలవడం పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆమెను అభినందించారు.

## వడ్డెర సంఘం పల్లగుట్ట గ్రామ అధ్యక్షులుగా శివరాత్రి కుమార్ నియామకం



**చిల్పూర్ అక్టోబర్ 5 నమస్తే హైదరాబాద్** తెలంగాణ వడ్డెర సంఘం టస్ట్ చైర్మన్ అని శివరాత్రి అయిలు మల్లు చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన శివరాత్రి కుమార్ ను గ్రామ అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. నాపై నమ్మకంతో నియమించిన . కులానికి నా వంతుగా సేవ చేస్తానని. రాష్ట్ర అధ్యక్షుడు చైర్మన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాకు సహకరించినటువంటి నా నియమానికి. జిల్లా వడ్డెర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లపు మల్లికార్జున్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లపు వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ యొక్క కార్యక్రమంలో శివరాత్రి శంకర్ పల్లపు సమ్మయ్య మిగతా వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

### కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్):**ధర్మసాగర్ మండలం,నారాయణగిరి గ్రామంలో మండల బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి,మాజీ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సమక్షంలో గంటె బాల కుమారి,పుట్ట రవి కాంగ్రెస్ పార్టీ వీడి బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు వారికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## దుర్గామాత నిమజ్జన్న కార్యక్రమంలో పాల్గొన్న కుమ్మగొని రమాదేవి



**ఘట్కేసర్ అక్టోబర్ 5 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ఎఫ్సీ నగర్ బివన్ పార్క్ వద్ద నున్న దుర్గామాత నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న రెండో వార్డ్ మాజీ కౌన్సిలర్ కొమ్మగొని రామాదేవి మహిపాల్. రమాదేవి మాట్లాడుతూ తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న మాత నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందకరంగా ఉందని, దుర్గాదేవి దయవల్ల అందరూ సుఖశాంతులతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి, ఎన్ ఎఫ్ సి నగర్ లోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా

**నమస్తే హైదరాబాద్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు భరోసాగా నిలుస్తోందని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు తెలిపారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గం పరిధిలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యం చేసుకున్న 11 మందికి రూ.11.63 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు లంక శ్యామ లరావు, చౌదరి బాబ్జీ, పిసిని జగన్నా?థంనాయుడు, పిన్నింటి మధు బాబు, గొర్లె శ్రీహరి పాల్గొన్నారు.



## బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ నిర్బంధం



రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు5 బీసీవై పార్టీ అధినేత రామచంద్రయాదవ్‌ను తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం హెూటల్ షెల్టాన్‌లో పోలీసులు నిర్బంధించారు. వివరాల్లోకి వెళితే... అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద రాజయ్యపేటలో బల్క్‌డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తున్న బాధితులకు అండగా నిరసనకు పిలుపునిచ్చిన బీసీవై పార్టీ అధినేత రామచంద్రయాదవ్ ఆదివారం నక్కపల్లి బయలు దేరి వెళ్తూ మార్గం మధ్యలో రాజమహేంద్రవరం చేరుకుని హెూటల్ షెల్టాన్‌లో బసచేశారు. తిరిగి నక్కపల్లి బయలుదేరుతున్న సమయంలో జిల్లా పోలీసులు షెల్టా న్‌కు చేరుకుని నోటీసు జారీ చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా నక్కపల్లి వెళ్లడానికి వీలులేదని పోలీసులు సూచించారు. దీంతో పోలీసులకు, రామచంద్రయాదవ్ వ్యక్తిగత సెక్యూరిటీ సిబ్బందికి మధ్య వాగ్వాదం జరిదింది. గదిలోంచి బయటకు వచ్చిన రామచంద్రయాదవ్‌ను పోలీసులు అడ్డుకోవడంతో ఆయన పోలీసులపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. గతంలో కరేడు, ఉదయగిరి లలో ఇదేవిధంగా పోలీసులను అడ్డం పెట్టుకుని బాధితులను అణిచివేశారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావాలంటే లక్షలాది ఎకరాల బీడుభూములు ఉన్నాయని, వ్యవసాయ భూములు, తీర ప్రాంతాల భూములు పరిశ్రమలకు తీసుకోవాలంటే బీసీవై పార్టీ ఊరుకోదని స్పష్టం చేశారు. నక్కపల్లిలో జరుగుతున్న దానిని స్థానికులు అడ్డుకుంటుంటే వారికి అడంగా నిలిచేందుకు తాము వెళుతుంటే దారుణంగా నిర్బంధం విధించడం అన్యాయమన్నారు. జరిగిన సంఘటనపై అవసరమైతే కేంద్రప్రభుత్వంతో మాట్లాడతానని యాదవ్ అన్నారు. వారం రోజుల్లో హైకోర్టులో అనుమతి తీసుకుని రాజయ్యపేట గ్రామం వెళ్తానని చెప్పారు. అనంతరం ఆయన రాజమహేంద్రవరం నుంచి వెనుదిరిగారు.

# మృతి చెందిన అంజమ్మ మృతదేహానికి నివాళులర్పించిన నల్ల శ్రీరాములు





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం చిన్నమదూరు గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పరిధుల నిరంజన్ గౌడ్. రాజశేఖర్ గౌడ్.వారి తల్లి పరిధిల అంజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి . టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మృతిచెందిన అంజమ్మ మృతదేహానికి నివాళులర్పించి. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలోని, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగ దశరథ, రామచంద్రనాయక్, వాసర్ల అశోక్, గూగుల్ నరేందర్ నాయక్, గ్రామ యువత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు,

# లిటిల్ స్టార్ స్టూడియోను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, అక్టోబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** సప్తగిరి హిల్స్ బోడుప్పల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ స్టార్ బేబి స్టూడియో నీ ముఖ్య అతిథిగా హాజరై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ చిలుక నగర్ మాజీ అధ్యక్షుడు పల్లె నర్సింగ్ రావు, ఈరెల్లి రవీందర్ రెడ్డి, జెల్లీ మోహన్ ,పిట్టల నరేష్, తిరుమలలేశ్, రాజు నిర్వహకులు సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులపై చిన్నచూపు తగదు



**నమస్తే హైదరాబాద్ :** ఉద్యోగులపైచిన్న చూపు తగదని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ రమణమూర్తి తెలిపారు. ఆదివారం శ్రీకాకుళంలోని దానరి క్రాంతి భవన్‌లో కార్యవర్గ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల నుంచి డీఏ పెండింగ్‌లో పెట్టిందని తెలిపారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ, నాయకులు పి. ప్రభాకరరావు ఎం.సన్యాసిరావు, పి.రామకృష్ణ, కె.తేజేశ్వరరావు, జి. శ్రీనివాసరావు, జి.తిరుమలరావు పాల్గొన్నారు.

# అమ్మవారి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్







**ఉప్పల్, అక్టోబర్ 5 (నమస్తే హైదరాబాద్):** విజయదశమి పండుగను పురస్కరించుకుని అమ్మవారు (దుర్గమాత) తొమ్మిది రోజుల ఉత్సవాల అనంతరం దుర్గమాత నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో భక్తులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.శ్రీ దేవీశరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం లోని పలు డివిజన్లలో జరిగిన అమ్మవారి నిమజ్జన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక మేళా తాళాలతో ఆటపాటలతో భక్తి పారవశంతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు అమ్మవారి ఆశీస్సులతో ఎలాంటి ఆటంకాలు జరగకుండా శుభప్రదంగా ముగిశాయని, నిర్వహించిన నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 12న శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం

## – సభ్యుల అభిప్రాయం అనంతరం నూతన కమిటీ ఎన్నిక పై నిర్ణయం






ఉప్పల్, అక్టోబర్ 5 ( నమస్తే హైదరాబాద్): రామంతపూర్ శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం రెండేళ్ల పదవీకాలం ఆదివారంతో ముగిసింది. దీంతో శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డి. సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ యాదవ్ ల రెండేళ్ల పదవీకాలం విజయవంతంగా పూర్తయ్యింది. ఈ సందర్భంగా వీరు తమ రాజీనామా లేఖలను శ్రీనగర్ కాలనీ సలహా కమిటీకి సమర్పించారు. ఈ సలహా కమిటీలో ఎం. ఎ. జలీల్ పాషా, ఆనంద్ రావు, రాజు, రాజమౌళి, యాదగిరెడ్డి, రామబ్రహ్మం, రాజమల్లు, జంగా రెడ్డి, ఉదయ్ కుమార్, పెంటయ్య, ఇలయ్య, జి. రాములు, వెంకటేష్, సురేష్, సునీల్, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు. ఎన్నికల కమిటీ అధికారిగా ఎం.ఎ. జలీల్ పాషా ని ఎన్నుకున్నారు. ఆయన ఆధ్వర్యంలో వచ్చే ఆదివారం అక్టోబర్ 12వ తేదీ ఆదివారం శ్రీనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో సాధారణ బాడీ సమావేశం నిర్వహించబడుతుంది. ఈ సమావేశంలో కాలనీ ఎన్నికలు, ఎన్నికల ప్రక్రియపై చర్చించబడుతుంది మరియు తుది నిర్ణయాలు తీసుకోబడతాయని ఎంఏ జలీల్ పాషా తెలిపారు.

# అసలేం జరుగుతోంది..?

## చిన్నారుల మృతి ఘటనలపై ప్రభుత్వం సీరియస్..

**నమస్తే హైదరాబాద్ :** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఇద్దరు చనిపోవడం ఏపీలో కలకలం రేపుతోంది. తీవ్ర జ్వరం, పచ్చకామెర్లతో ఆ ఇద్దరు విద్యార్థినులు చనిపోగా.. మరో 120 మందికిపైగా అస్వస్థతకు గురయ్యారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు.. అస్వస్థతకు గురైన వాళ్లను విశాఖ కేజీహెచ్ సహా పలు ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. అలాగే ప్రిన్సిపాల్ సహా మరో ఇద్దరిపై చర్యలు తీసుకున్నారు.విషయం తెలిసిన వెంటనే విశాఖ %ఖ+ఎ%కు వెళ్లి.. చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు మంత్రి గుమ్మడి సంధ్యారాణి. పిల్లల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు మంత్రి సంధ్యారాణి. అలాగే ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. మంత్రి సంధ్యారాణికి ఫోన్ చేయడంతో.. పరిస్థితులను సీఎంకు వివరించారు. ఈ ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. మన్యంలో వర్షాలు పడగానే జ్వరాలు విజృంభిస్తాయని.. ఆ వర్షాల కారణంగానే జ్వరాలొచ్చాయన్నారు మంత్రి సంధ్యారాణి. అలాగే దసరా సెలవులకి విద్యార్థులు ఇంటికి వెళ్లిరావడంతో.. అక్కడున్న నీటి సమస్యల వల్ల ఈ పరిస్థితొచ్చిందన్నారు.మరోవైపు అనంతపురంలోని శిశుగృహంలో ఓ చిన్నారి చనిపోవడం తీవ్ర కలకలం రేపింది. సిబ్బంది శిశువు మృతదేహాన్ని పూడ్చేయడం వివాదాస్పదమైంది. అయితే నిజానిజాలు తేల్చేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీ వేశారు కలెక్టర్. అయితే



చిన్నారికి గుండె సంబంధిత సమస్యలున్నాయని.. అందుకే చనిపోయినట్లు తెలిపారు మంత్రి సంధ్యారాణి. మొత్తంగా.. రెండు ఘటనలపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఆస్పత్రుల్లో చికిత్స విద్యార్థులను వైసీపీ నేతలు కూడా పరామర్శించారు.

# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

**నమస్తే హైదరాబాద్ :** శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయమని ఎస్పీ సునీల్ షెరాన అన్నారు. ఇందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా కార్డనసెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఆదివారం ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు గ్రామాల్లో సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. సరిమైన పత్రాలు లేని 16 బైక్‌లు, గ్రానైట్‌ను అక్రమంగా తరలిస్తున్న రెండు లారీలను స్వాధీ నం చేసుకున్నామన్నారు. అలాగే 30 లీటర్ల నా టుసారా, 20 మద్యం బాటిళ్లను గుర్తించి సీజ్ చేసినట్లు వివరించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా నేరం జరుగుతున్నట్లు తెలిస్తే స్థానిక పోలీసుస్టేషనకు సమాచారం ఇవ్వాలన్నారు.

## శ్రీశైలం ఆలయ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ఫోకస్



**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, అక్టోబరు 5 శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానం అభివృద్ధి పై దేవదాయ, అటవీశాఖలతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ (ఆదివారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతిర్లింగం, శక్తిపీఠం కలిగిన దివ్యక్షేత్రంగా వెలుగొందుతున్న ఆలయ సమగ్రాభివృద్ధిపై చర్చించారు. ప్రతి ఏడాది లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు. తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆధ్యాత్మికంగా, పర్యాటక ప్రాంతంగా, పర్యావరణ పరంగా శ్రీశైలం ప్రాంతాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రచించాలని ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. దేవాలయ అభివృద్ధి కోసం 2 వేల హెక్టార్ల భూమిని దేవదాయశాఖకు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైల క్షేత్రానికి జాతీయ రహదారులను అనుసంధానించేలా ప్రణాళికలు చేయాలని ఆదేశించారు సీఎం చంద్రబాబు. శ్రీశైలంలోని పులుల అభయారణ్యం అభివృద్ధికి పలు సూచనలు చేశారు సీఎం చంద్రబాబు. భక్తుల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతున్న కారణంగా ఆలయ సమగ్రాభివృద్ధికి సత్వర చర్యలు అవసరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున భక్తులు వస్తున్న సందర్భంగా సౌకర్యాలు విస్తరించాలని పవన్ కల్యాణ్ మార్గనిర్దేశం చేశారు. శబరిమలతో సహా ఇతర ప్రముఖ దేవాలయాల్లో సౌకర్యాలను పరిశీలించి శ్రీశైలాన్ని అభివృద్ధి చేద్దామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.


## ఆ రెండు ఘటనలపై సీఎం చంద్రబాబు ఆరా.. అధికారులకు కీలక ఆదేశాలు



**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం, అక్టోబరు5కురుపాం అనంతపురం ఘటనలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ మేరకు అధికారులను అడిగి సీఎం వివరాలు తెలుసుకున్నారు. ఈ క్రమంలో మంత్రి సంధ్యారాణి అధికారులతో మాట్లాడారు ముఖ్యమంత్రి. కురుపాం గిరిజన బాలికల గురుకులంలో విద్యార్థులకు అస్వస్థతపై మంత్రితో మాట్లాడారు సీఎం చంద్రబాబు. పదుల సంఖ్యలో విద్యార్థులు అనారోగ్యం పాలైన ఘటనపై అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు ముఖ్యమంత్రి. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థుల వద్దకు వెళ్లి పరామర్శించనున్నారు మంత్రి సంధ్యారాణి. పార్వతీపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్‌తో పాటు గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు వెళ్తున్నట్లు సీఎంకు వివరించారు మంత్రి సంధ్యారాణి. అనంతపురంలో శిశు సంరక్షణ కేంద్రంలో పసిబిడ్డ మృతిపై మంత్రి సంధ్యారాణితో మాట్లాడారు సీఎం చంద్రబాబు. ఈ రెండు ఘటనలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి మాతృ వియోగం

### దొంతి కాంతమ్మ భౌతికాయానికి నివాళులు అర్పించిన టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



**నమస్తే హైదరాబాద్ :**-నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు %ఆ% ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి తల్లి గారైన దొంతి కాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందగా హన్మకొండ లోని వారి నివాసంలో కాంతమ్మ భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు మరియు టీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు.

# కురుపాం విద్యార్థినిల మృతి బాధాకరం..

## త్వరలో పరామర్శకు పవన్

**నమస్తే హైదరాబాద్ :** కురుపాం గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినిల మృతి బాధాకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. కురుపాం బాలికల గురుకులంలోని విద్యార్థినిలు అనారోగ్యానికి గురైన విషయం తెలిసి బాధపడినట్లు చెప్పారు. అక్కడ నెలకొన్న పరిస్థితిపై జిల్లా అధికారులు, వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. అక్కడి పిల్లలు పచ్చకామెర్లు సంబంధిత లక్షణాలతో అనారోగ్యానికి గురయ్యారని తెలిపారు. కొన్నిరోజులుగా అనారోగ్యంతో ఉన్న ఇద్దరు విద్యార్థినులు వేర్వేరు రోజుల్లో ఇంటి దగ్గర ఒకరు, మరొకరు ఆసుపత్రిలో మృతిచెందినట్లు పవన్ కల్యాణ్ వివరించారు.మృతిచెందిన విద్యార్థినిలు కుటుంబాలకు పవన్ కల్యాణ్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే.. విశాఖపట్నం కేజీహెచ్‌లో 37 మంది విద్యార్థినులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినులకు మెరుగైన చికిత్స అందించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. అదనపు ఆరోగ్య సిబ్బందిని




ఏర్పాటు చేసుకుని నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. త్వరలో కురుపాం వెళ్లి గురుకులంలో పరిస్థితిని పరిశీలిస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించిన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

### దొంతి కాంతమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీఎం సలహాదారు,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు .







**నమస్తే హైదరాబాద్ :** నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యులు దొంతి మాధవ రెడ్డి తల్లి గారైన దొంతి కాంతమ్మ భౌతిక దేహానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, సహచర ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, నాయిని రాజేందర్ రెడ్డి లతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ – వరద రాజేశ్వర్ రావు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ఎంబీబీఎస్ విద్యార్థి అరుముల్లా గణేష్‌కు ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా యూత్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ నుంచి ఆర్థిక భరోసా...

### విద్యార్జనలో ఎలాంటి ఆర్థిక భారాలు అడ్డుకావు. రాబోయే రోజుల్లో కూడా గణేష్‌కు అన్ని విధాలా తోడుగా ఉంటాం ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ ...





**నమస్తే హైదరాబాద్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎనుమాముల గ్రామానికి చెందిన అరుముల్లా గణేష్ తన చిన్ననాడే తల్లిదండ్రులను కోల్పోయి మేనమామ సౌరం దాసు వద్ద పెరిగి చదువుకుంటూ ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఆర్థిక ఇబ్బందులు గణేష్ విద్యాభ్యాసానికి అడ్డంకిగా మారకూడదని భావించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ గణేష్‌కు ఆర్థిక సహాయం అందించారు...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, "విద్యార్జనలో ఎలాంటి ఆర్థిక భారాలు అడ్డుకావు. రాబోయే రోజుల్లో కూడా గణేష్‌కు అన్ని విధాలా తోడుగా ఉంటాం" అని హామీ ఇచ్చారు. వైద్యరంగంలో గణేష్ భవిష్యత్తులో సమాజానికి సేవలు అందించాలని ఆశీర్వదించారు...స్థానిక నాయకులు గణేష్ పరిస్థితిని ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టడం గణేష్ కుటుంబానికి, గ్రామస్తులకు నూతన ఆశలు నింపింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గణేష్‌ను సన్మానించి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే గణేష్ చదువుకు మరింత సాయం అందించేందుకు నగరంలోని దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.గణేష్ కుటుంబ సభ్యులు, మిత్రులు ఎమ్మెల్యే నాగరాజు కు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్య, ప్రతిభకు అండగా నిలిచిన వారి మానవతా స్ఫూర్తి పట్ల సంతోషం వ్యక్తం చేశారు...ఈ సందర్భంగా స్థానిక డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సౌరం చిన్నయ్య, కాంగ్రెస్ నాయకులు దామెర ఆనందం, సౌరం ప్రభాకర్, మాణిక్యం, అభిషేకం, సౌరం టోనీ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తో పాటు తదితరులు పాల్గొన్నారు....

## వలస కార్మికులు విలవిల



చీమకుర్తి, అక్టోబరు5: గనుల సీనరేజీ వసూలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు చేపట్టిన నిరవధిక సమ్మె వలస కార్మికులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఐదురోజుల నుంచి పనులు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో పొట్ట చేతపట్టుకొని ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం ఇక్కడికి వచ్చిన వారికి పూట గడవని దుస్థితి నెలకొంది. చీమకుర్తి, రామతీర్థం, మర్రిచెట్లపాలెం, బూదవాడ పరిసర ప్రాంతాల్లో దాదాపు 800 గ్రానైట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి.

6లో

# తీవ్రమైన ఫ్రస్టేషన్లో జగన్ ఉన్నారు: సోమిరెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, అక్టోబర్ 5: ప్రజలు అధికారం అప్పగిస్తే కల్తీ మద్యంతో హోల్ సేల్ వ్యాపారం చేసిన పెద్దమనిషి వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు సర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ప్రమాదకర మద్యంతో అమాయకుల ప్రాణాలు తీసిన వారిని పదవులిచ్చి ప్రోత్సహించిన చరిత్ర ఆయనదని జగన్ ను విమర్శించారు. వారి అక్రమాలను కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని సోమిరెడ్డి తేల్చిచెప్పారు.సమర్ధంగా పని చేసి మద్యం డంప్ ను పట్టుకున్న వారిని అభినందించాల్సిదిపోయి.. విమర్శలా? అంటూ పులివెందుల ఎమ్మెల్యే జగన్ ను ప్రశ్నించారు సోమిరెడ్డి. 'మద్యం గురించి జగన్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. అన్నమయ్య జిల్లాలో కల్తీ మద్యం కేంద్రంపై ఎక్సైజ్ శాఖ అధికారులు రైడ్ చేసి పట్టుకున్నారు. కల్తీ మద్యం రాష్ట్రమంతా జరుగుతోందని, సీఎం చంద్రబాబు నాయుడే ప్రోత్సహిస్తున్నారని జగన్ రెడ్డి అర్థం లేకుండా మాట్లాడుతున్నారు.

అక్రమాలను మా కూటమి ప్రభుత్వం సహించే పరిస్థితే లేదు. రాష్ట్రంలోని ఒక ప్రాంతంలో జరుగుతున్న కల్తీ మద్యం కేంద్రాన్ని సీజ్ చేయడంతోపాటు నిందితులను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ప్రభుత్వం, అధికారులు సమర్ధవంతంగా పనిచేసినందుకు అభినందించాల్సిందిపోయి నిందలు వేస్తారా?' అంటూ జగన్ ను సోమిరెడ్డి నిలదీశారు.'వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రవ్యాప్తంగా జగన్ రెడ్డి సారథ్యంలోనే హోల్ సేల్ గా కల్తీ మద్యం వ్యాపారం జరిగింది. బలవంతంగా గుంజుకున్న డిస్టలరీల్లో కల్తీ మద్యం తయారు చేసి ప్రభుత్వ డిపోలు, మద్యం దుకాణాల ద్వారా జనం నెత్తిన పోశారు. ఆ కల్తీ మద్యం తాగి వేలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది అనారోగ్యం పాలయ్యారు. డిస్టలరీలను జగన్ రెడ్డి లెఫ్ట్, రైట్లు బలవంతంగా సొంతం చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన రూ.3,500 కోట్ల కుంభకోణం దేశంలోనే ఒక సంచలనం. ఓట్లు వేసి అధికారం ఇచ్చిన ప్రజలకు కల్తీ మద్యం పోసి చంపిన పార్టీగా వైసీపీ చరిత్రలో నిలిచిపోతుంది. ఇన్ని పాపాలు చేసిన జగన్ రెడ్డి ఈ రోజు నీతులు వల్లించడం విచిత్రంగా ఉంది. చర్యలు చేపడితే విమర్శిస్తారు.. చర్యలు చేపట్టకపోయినా విమర్శలు చేస్తారు.. ఇదీ జగన్ రెడ్డి నైజం. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో చర్యలు తీసుకోకుండా ఉండదు. తీవ్రమైన ఫ్రస్టేషన్ లోనే జగన్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు.

కల్తీ మద్యం కుట్రదారులను ప్రోత్సహించిన చరిత్ర జగన్ రెడ్డిది. 2014లో గవర్నర్ పాలన సాగుతున్న సమయంలో సర్వేపల్లి, కావలి నియోజకవర్గాల వైసీపీ అభ్యర్థులు కల్తీమద్యంతో అమాయకులను చంపేశారు. కరడుగట్టిన మాఫియాతో కలిసి ప్రమాదకరమైన కల్తీ మద్యాన్ని రెండు నియోజకవర్గాల్లో భారీఎత్తున డంప్ చేశారు. గోవాతో పాటు పాండిచేరి, కర్ణాటక నుంచి ప్రమాదకరమైన కల్తీ మద్యాన్ని తీసుకొచ్చారు. అప్పట్లో అధికారులు 14 డంప్ లను గుర్తించి కేసులు నమోదు చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిపై 4, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిపై 6 కేసులు నమోదయ్యాయి. సర్వేపల్లిలో ఐదుగురు, కావలిలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు.. వందలాది మంది తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. కల్తీ మద్యం పోసి అమాయకుల ప్రాణాలు తీసిన వారిపై చర్యలు తీసుకోకపోగా పదవులు ఇచ్చి ప్రోత్సహించిన చరిత్ర జగన్ రెడ్డిది. ఒక్క నెల్లూరు జిల్లాలోనే కాదు, రాష్ట్ర వ్యాప్తంగా అవినీతిని, మద్యం మాఫియాను ప్రోత్సహించి, కల్తీ మద్యంతో హోల్ సేల్ వ్యాపారం చేసిన జగన్ రెడ్డికి మాట్లాడే హక్కే లేదు' అని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

# యారాడ బీచ్‌లో విషాదం.. సముద్రంలో కొట్టుకుపోయిన విదేశీయులు..




**నమస్తే హైదరాబాద్ :** విశాఖ: యారాడ బీచ్ లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సముద్రంలో ఈతకు దిగిన నలుగురు విదేశీయులు నీటిలో కొట్టుకుపోయారు. లైఫ్ గాడ్స్ వీరిలో ఇద్దరిని రక్షించి ఒడ్డుకు తీసుకువచ్చారు. మరో ఇద్దరు గల్లంతయ్యారు. బయటకు తీసుకువచ్చిన వారికి లైఫ్ గాడ్స్ సీపీఆర్ చేశారు. ఇద్దరిలో ఓ వ్యక్తి సీపీఆర్ కారణంగా బతికాడు. మరో వ్యక్తి చనిపోయాడు. రెస్క్యూ సిబ్బంది సముద్రంలో గల్లంతైన వారి కోసం వెతుకుతున్నారు.ఇటలీకి చెందిన మొత్తం 16 మంది పర్యాటకులు యారాడ బీచ్ లో ఎంజాయ్ చేయడానికి వచ్చారు. అందరూ సముద్రంలో దిగి ఈత కొడుతూ ఉండగా అలల ధాటికి ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కాగా, యారాడ బీచ్ లో తరచుగా ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటూ ఉన్నాయి. ఈత కోసం సముద్రంలోకి వెళ్లిన చాలా మంది గల్లంతై ప్రాణాలు కోల్పోయారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలోనూ 8మంది ఇటలీ పర్యాటకులు సముద్రంలో కొట్టుకుపోయారు. లైఫ్ గార్డ్స్ సకాలంలో స్పందించటంతో అందరూ క్షేమంగా బయటపడ్డారు.

మరో ఘటనలో..

పశ్చిమ గోదావరి మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్‌లో విజయవాడకు చెందిన ఎం ప్రవీణ్ గల్లంతయ్యాడు. స్నానం చేస్తుండగా అలలు ఎగసిపడటంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు, మెరైన్ పోలీసులు రంగంలోకి దిగి ప్రవీణ్ కోసం గాలిస్తున్నారు.

# దీపావళి'.. ఈ పేరుతో ఓ ఊరుంది..

**నమస్తే హైదరాబాద్ :** భారతదేశంలోనే 'దీపావళి' అని పిలిచే ఒకే ఒక్క గ్రామం... శ్రీకాకుళం జిల్లా కేంద్రానికి 7 కిలోమీటర్ల దూరంలోని గార మండలం, గొంటి మేజర్ పంచాయితీలో ఉంది. ఆ ఊరి జనాభా 1,181. అందరూ వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తారు. వంశధార, నాగావళి నదుల నుంచి సాగునీరు అందుబాటులో ఉండటం వల్ల అన్ని రకాల పంటలు పుష్కలంగా పండిస్తారు.'ఈ గ్రామం పేరు వెనుక గొప్ప పురాణం ఉంది. శతాబ్దాల క్రితం... ఈ ప్రాంతాన్ని పాలించిన సిక్కోలు రాజు అత్యంత భక్తిపరుడు. ప్రజలకు ఏ కష్టం రాకుండా చూసుకునేవాడు. ప్రతీ ఉదయం గుర్రం మీద శ్రీకాకుళం నుండి శ్రీకూర్మం మీదుగా కళింగ పట్నం వెళ్లి తిరిగి వస్తుండేవాడు. ఆ క్రమంలో ఒకరోజు ఈ ప్రాంతంలోని పవిత్రమైన శ్రీ కూర్మనాథ స్వామి ఆలయాన్ని సందర్శించి తిరిగి వస్తుండగా... మా


గ్రామంలో చీకటిపడుతున్న వేళ స్పృహ తప్పి పడిపోయాడు. అలాంటి పరిస్థితుల్లో ఇక్కడి రైతు కూలీలు, భక్తులు వచ్చి... నూనె దీపాలతో ఆయన చుట్టు చేరి, సపర్యలు చేసి, మంచినీళ్లు ముఖంపై చిలకరించడంతో రాజు స్పృహలోకి వచ్చి, లేచి కూర్చున్నాడు. తన కోసం ప్రజలు చూపిన అభిమానానికి ఆయన పొంగిపోయాడు. అందుకు కృతజ్ఞతగా, రాజు ఇలా ప్రకటించాడు, 'మీరు దీపాల వెలుగులో నాకు ఊపిరి పోశారు. ఈ రోజు నుంచి మీ గ్రామాన్ని దీపావళి అని పిలుచుకుందాం' అన్నారట. ఆ విధంగా, ఈ గ్రామందీపావళి' పేరుతో ప్రాచుర్యంలోకి వచ్చింది" అని వివరించారు శ్రీకాకుళానికి చెందిన ఏస్ (అగ్రి బిజినెస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) ఎన్జీఓ ఛైర్మన్, అగ్రి సైంటిస్ట్ డా.ఎస్.వి.ఎస్.ఆర్.కె నేతాజీ. సాధారణంగా సంక్రాంతి పండగకు అల్లుళ్లకు మర్యాదలు చేస్తారు. కానీ ఈ ఊరిలో మాత్రం 'దీపావళి'కి కూడా అల్లుళ్లకు మర్యాదలు, ప్రత్యేక ఆచారాలు విందులు, వినోదాలు, కుటుంబ సమేతంగా భోజనాలు చేయడం, మిఠాయిలు ఇచ్చిపుచ్చుకోవడం వంటి సరదాలతో మహా సందడిగా ఉంటుంది.రాజును తలుచుకుంటూ దీపాలు...

"ఎవరైనా మీదే ఊరు అంటే... 'దీపావళి' అని చెప్పుకోవడం మాకు గర్వంగా ఉంటుంది. అప్పుడెప్పుడో రాజుగారు పేరు పెట్టినప్పటి నుంచి ఇప్పటి దాకా... రెవెన్యూ రికార్డుల్లో మా గ్రామం 'దీపావళి'గానే నమోదు అయింది. ఇక్కడ అన్ని పండుగలు ఘనంగా జరుపుకొంటారు. సంక్రాంతికి పెద్దలను తలుచుకుంటూ భోజనాలు




పెట్టుకోవడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా ఉన్న సంప్రదాయం. మా ఊరిలో సంక్రాంతి పండుగతో పాటు దీపావళికి కూడా పెద్దలకు కొత్త దుస్తులు, భోజనాలు పెట్టడం విశేషం. ఇక్కడ పాడిపంటలకు లోటులేదు. వరి, జొన్నలు అన్ని రకాల కూరగాయలు పండించుకుంటాం. అయితే తాగునీటికి చాలా ఇబ్బందులు పడుతున్నాం. మాకు సమీపంలో శాలిగుండం తాగునీటి ప్రాజెక్టు ఉన్నప్పటికీ... మా గ్రామస్తులకు సరిపడా రక్షిత మంచినీరు అందటం లేదు. ఈ సమస్యను పరిష్కరించాల్సి ఉంది' అంటున్నారు 'దీపావళి' గ్రామ సర్పంచ్ చల్ల శ్రీనివాసరావు. ఈయన గత 24 ఏళ్లుగా ఈ గ్రామానికి సర్పంచ్‌గా సేవలందిస్తున్నారు. పేరుకు తగ్గట్టే 'దీపావళి' సందర్భంగా గ్రామం మొత్తం రాత్రి సమయంలో వేల దీపాలతో దేదీప్యమానంగా వెలిగిపోతుంది. రంగోలీ డిజైన్‌లతో వీధులు, ఇళ్లు కళకళలాడు తుంటాయి. ఊరి చరిత్రను, రాజును తలుచు కుంటూ దీపాల వెలుగులో ఊరేగింపు, శ్రీ కూర్మనా?థ ఆలయంలో ప్రత్యేక పూజలు జరుపుతారు. అందరికీ శుభాలు జరగాలని భక్తిశ్రద్ధలతో గ్రామస్తులంతా పూజలు, నైవేద్యాలు సమర్పిస్తారు. ఒక రాజు గొంతులో నీళ్లు పోసి కాపాడిన గొప్ప చరిత్ర ఈ గ్రామానిది. అలాంటి ప్రజల వారసులు ఇప్పుడు తాగునీటి సమస్యను ఎదుర్కోవడం విచిత్రం.

# కురుపాం పచ్చకామెర్ల విద్యార్థినిలకు మెరుగైన వైద్యం...



**నమస్తే హైదరాబాద్ :** పార్వతీపురం మన్యం: కురుపాం గురుకుల పాఠశాలలో విద్యార్థినులు పచ్చకామెర్లతో బాధపడుతుండడం కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో పచ్చకామెర్ల వ్యాధి 5 శాతం కంటే ఎక్కువ ఉన్న విద్యార్థినులను అధికారులు మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఈ మేరకు పార్వతీపురం ఆసుపత్రిలో గురుకులం సెక్రటరీ గౌతమి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థినిలు పచ్చకామెర్ల బారిన పడడానికి గల కారణాలు అన్వేషిస్తున్నట్లు చెప్పారు.ఈ విషయంపై రాష్ట్రస్థాయి అధికారుల బృందం దర్యాప్తు చేస్తున్నారని గౌతమి పేర్కొన్నారు. నీటి వల్ల ఈ వ్యాధి వచ్చిందనే అనుమానంతో అక్కడ వాటర్‌ను పరీక్షించినట్లు తెలిపారు. నీటిలో ఎటువంటి సమస్య లేదని నిర్ధారణ అయిందని వివరించారు. పచ్చకామెర్లు 5 శాతం కంటే ఎక్కువగా ఉన్న విద్యార్థినులు మొత్తం 36 మంది ఉన్నట్లు గుర్తించినట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో 120 మంది విద్యార్థినిలు చికిత్సపొందుతున్నట్లు గౌతమి స్పష్టం చేశారు.కురుపాం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో 611 మంది చదువుతున్నారు. అయితే.. గతంలో ఈ పాఠశాలకు చెందిన ఇద్దరు బాలికలు పచ్చకామెర్ల లక్షణాలతో మృతి చెందారు. ఈ ఘటనతో సర్వత్రా ఆందోళన చెలరేగింది. దీంతో ప్రస్తుతం విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితికి గల కారణాలు తెలుసుకోవడానికి అధికారులు తీవ్రస్థాయిలో చర్యలు చేపడుతున్నారు.

# తిరుమలలో కుండపోత వర్షం.. రాష్ట్రంలో 3 రోజుల పాటు వానలు.. ఆ 3జిల్లాలకు రెడ్ అలర్ట్

**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లో ద్రోణి ప్రభావం కొనసాగుతుంది. రెండు రోజులుగా పలు జిల్లాలో కుండపోత వాన కురుస్తోంది. ఇదిలా ఉంటే శనివారం నాడు తిరుమలలో కుండపోత వాన కురిసింది. తెల్లవారుజాము నుంచే ఎడతెరపి లేని వర్షం కురవడంతో భక్తులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఉరుములు, మెరుపులతో వర్షం కురవడంతో దర్శనం తర్వాత గదులకు వెళ్లేందుకు, లడ్డూ కేంద్రాలకు వెళ్లడానికి భక్తులు ఇబ్బంది పడ్డారు. కొన్ని చోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. వర్షం ప్రభావంతో తిరుమలలో చలి ప్రభావం పెరిగింది.తిరుపతి, పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 4 గంటల పాటు వర్షం కురిసింది. తెల్లవారుజామున 4.30 నుంచి ఉదయం 8.30గంటల వరకు భారీ వర్షం కురిసింది. కాసేపు విరామం తర్వాత మరో 4 గంటల పాటు మోస్తరు వర్షం కురిసింది. మొత్తం మీద శనివారం నాడు తిరుపతిలో 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. భారీ వానతో రోడ్లన్ని జలమయం అయ్యాయి. లక్ష్మీపురం జంక్షన్‌లో మోకాలి లోతు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. అధికారులు మోటర్ల సాయంతో నీటిని పంపింగ్ చేరు.తమిళనాడు తీరం వెంట బంగాళాఖాతలో ఉపరితల ఆవర్తనం విస్తరించింది. దీని ఫలితంగా రాష్ట్రంలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. దీంతో ఈ మూడు జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. అలానే అల్లూరి జిల్లాలోని పలు ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అలానే గంటకు 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని.. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలానే ఉత్తర కోస్తా, యానాం ప్రాంతాల్లో మోస్తురు




నుంచి భారీ వర్షాలు.. కొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని అధికారులు వెల్లడించారు. దక్షిణ కోస్తాలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు.. రెండు మూడు చోట్ల చిరు జల్లులు కురిసేందుకు అవకాశం ఉందని తెలిపారు. రాయలసీమలో కూడా నేడు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలానే రాయలసీమలో ఒకటి, రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని.. అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వర్షం పడే సమయంలో బయటకు రావద్దని సూచించారు.

# అక్రమ కట్టడాలు, లేఔట్‌లు నిర్మిస్తే కూల్చివేస్తాం..

**నమస్తే హైదరాబాద్ :** నెల్లూరు: గూడూరు మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీతో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు ఆయన ఎమ్మెల్యేలకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమృత్ పథకం ద్వారా రూ.10వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా తాగునీరు అందించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ పథకం ద్వారా గూడూరుకు రూ.73 కోట్ల నిధులు మంజూరయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలకు అమృత్ పథకం కింద నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. రాష్టంలో ఉన్న పనికిరాని డ్రైనేజీలను పూడ్చుడానికి రూ.28 వేల కోట్ల ఖర్చు అవుతోందని వివరించారు. మొదటి విడతగా రూ.4 వేల కోట్ల నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు, లేఔట్‌లు నిర్మిస్తే కూల్చివేస్తామని మంత్రి నారాయణ హెచ్చరించారు.



---

వీటిల్లో దాదాపు పది వేల మందికిపైగా వలస కార్మికులు, మరో పది వేల మంది ఇతర కార్మికులు పనిచేస్తున్నారు. వలస కార్మికులంతా కాంట్రాక్ట్ పద్ధతిపై వచ్చిన వారు కావడంతో రాయి కటింగ్ చేసిన మేరకు మాత్రమే వారికి వేతనం అందుతుంది. ఈ పరిస్థితుల్లో ఈనెల ఒకటో తేదీ నుంచి గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్లు తమ ఫ్యాక్టరీలను షట్‌డౌన్ చేశారు. దీంతో వలస కార్మికుల పరిస్థితి అగమ్మగోచరంగా మారింది. వీరిలో రాజస్థాన్, ఒడిసా, జార?ండ్, బిహార్ తదితర ప్రాంతాల నుంచి వచ్చినవారు ఎక్కువగా ఉన్నారు. రాజస్థాన్‌కు చెందిన కార్మికుల్లో చాలా మంది ఇక్కడ నెలకొన్న క్లిష్ట పరిస్థితులను గమనించి తిరుగుముఖం పట్టారు. మిగతా వారు తమ పరిస్థితి ఏమిటని బిక్కుబిక్కుమంటూ చూస్తున్నారు. గత కరోనా కాలంలో ఫ్యాక్టరీలు మూతపడిన సమయంలో భారీ స్థాయిలో వలస కార్మికులు స్వస్థలాలకు వెళ్లిపోయారు. మళ్లీ ఇప్పుడు అదే పరిస్థితి ఏర్పడింది. దీంతో ఫ్యాక్టరీ ఓనర్లు సైతం ఆందోళన చెందుతున్నారు.

# వాయుగుండం ఎఫెక్ట్.. ఏపీలో భారీ వర్షాలు



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పై వాయుగుండం ప్రభావం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో వచ్చే మూడు గంటల్లో పలు జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కడప, అనంతపురంలో వర్షం పడే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఈ క్రమంలో ఏపీలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, మరికొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. అక్కడక్కడ పిడుగులు పడవచ్చని తెలిపారు. 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వివరించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని తెలిపారు. ఇప్పటికే భారీ వర్షాలతో ఏపీలోని పలు జిల్లాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. తిరుపతిలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు.

## అమెరికాలో అంబటి రాంబాబు కుమార్తె ప్రేమ వివాహం.. ట్రంప్ దెబ్బకు ఏం చేస్తారు మరి..



**నమస్తే హైదరాబాద్ :** మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె శ్రీజ ప్రేమ పెళ్లి చేసుకున్నారు. అమెరికాలో అంబటి రాంబాబు దంపతులు, బంధువులు.. వరుడి తరఫు బంధువుల సమక్షంలో ఇల్లినాయిస్‌లోని మహా లక్ష్మీ ఆలయంలో హిందూ సాంప్రదాయ పద్ధతుల్లో వివాహ వేడుక చేశారు. డాక్టర్ శ్రీజ ప్రస్తుతం యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినాయిస్‌లో ఎండోక్రైనాలజీ విభాగంలో ఫెలోషిప్ చేస్తున్నారు. వరుడు జాస్తి హర్ష అమెరికాలో డోయిచ్ బ్యాంక్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. అంబటి అల్లుడు హర్షది పశ్చిమగోదావరి జిల్లా తణుకు కాగా.. ఆయనది కమ్మ సామాజిక వర్గం.శ్రీజ, హర్షలను అంబటి రాంబాబు అందరికి పరిచయం చేశారు. తన అల్లుడి గురించిన వివరాలు సరిగా తెలియదని.. తన కుమార్తె ప్రేమించి పెళ్లి చేసుకుందన్నారు. ఈ పెళ్లి ఏపీలో పెళ్లి చేయాలనుకున్నామని.. ట్రంప్ దెబ్బకు (వస్తే మళ్లీ వెనక్కు రానివ్వరేమోనని ఆలోచించి) అమెరికాలోనే వివాహం చేయాల్సి వచ్చిందన్నారు. వరుడు హర్ష తల్లిదండ్రులు వివాహానికి రాలేకపోయారని.. వారికి వీసా సమస్యలు ఎదురైనట్లు అంబటి తెలిపారు. మూడుసార్లు ప్రయత్నం చేసినా వీసా రాలేదన్నారు.. అందుకే వారు లైవ్‌లో పెళ్లి చూడాల్సి వచ్చిందన్నారు. వీళ్లిద్దరు ఏపీకి వచ్చిన సమయంలో ఘనంగా రిసెప్షన్ ఏర్పాటు చేస్తామన్నారు.మాజీ మంత్రి అంబటి రాంబాబు వైఎస్సార్‌సీపీలో యాక్టివ్‌గా ఉన్నారు.. పార్టీ తరఫున వాయిస్ బలంగా వినిపిస్తున్నారు. అంతేకాదు ఆయన ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్ కూడా ప్రారంభించారు.. రాజకీయాలు మాత్రమే కాదు.. సినిమాలపై కూడా రివ్యూలు ఇస్తున్నారు. అలాగే ఆయన చేసే రోజువారీ పనులపై కూడా వీడియోలు చేస్తున్నారు. అయితే కుమార్తె వివాహం కోసం అంబటి రాంబాబు అమెరికా వెళ్లారు.. అక్కడ కూడా వీడియోలు చేస్తున్నారు. అలాగే కుమార్తె వివాహ వేడుకతో పాటుగా అల్లుడ్ని అందరికి పరిచయం చేస్తూ వీడియోలను తన యూట్యూబ్ ఛానల్స్‌లో అప్‌లోడ్ చేశారు అంబటి. అంతేకాదు ట్విట్టర్ వేదికగా కూడా రాజకీయ ప్రత్యర్థులపై ట్వీట్ బాంబులు పేలుస్తున్నారు. మొత్తం మీద అంబటి రాంబాబు గత కొంత కాలంగా సోషల్ మీడియాలో బాగా యాక్టివ్ అయ్యారు.

# పర్యాటకుల సందడి



**నమస్తే హైదరాబాద్ :** పాడేరు, అక్టోబరు 5: బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో ఏజెన్సీలో వర్షాలు కురుస్తున్నప్పటికీ ఆదివారం పర్యాటకుల సందడి తగ్గలేదు. వాస్తవానికి శనివారం సైతం మన్యానికి అధిక సంఖ్యలోనే పర్యాటకులు విచ్చేశారు. దసరా పండుగ ముగియడం, వీకెండ్ కావడంతోపాటు వాతావరణం సైతం ఆహ్లాదకరంగా ఉండడంతో అనంతగిరి మండలం బొర్రా గుహలు మొదలుకుని చింతపల్లి మండలం లంబసింగి వరకు సందర్శకుల సందడి నెలకొంది. ఏజెన్సీలో అనంతగిరి మండలం బొర్రా గుహలు, అరకులోయలో గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్, గాలికొండ వ్యూపాయింట్, డుంబ్రిగుడ మండలంలోని చాపరాయి జలవిహారీ, పాడేరు మండలంలో మోదాపల్లి కాఫీ తోటలు, జి.మాడుగుల మండలంలోని కొత్తపల్లి జలపాతం, చింతపల్లి మండలంలో లంబసింగి ప్రాంతాలను ఆదివారం అధిక సంఖ్యలో పర్యాటకులు సందర్శించారు. లంబసింగిలో..చింతపల్లి: ఆంధ్ర కశ్మీర్ లంబసింగికి పర్యాటకుల తాకిడి పెరిగింది. పర్యాటక సీజన్ ప్రారంభం కావడంతో ఆదివారం లంబసింగికి అత్యధిక సంఖ్యలో పర్యాటకులు తరలి వచ్చారు. ఉదయం ఐదు గంటల నుంచి చెరువులవేనం వ్యూపాయింట్, లంబసింగి జంక్షన్ వద్ద పర్యాటకులు సందడి చేశారు. చెరువులవేనంలో మంచు అందాలను వీక్షిస్తూ ఎంజాయ్ చేశారు. ఉదయం 11 గంటల వరకు చెరువులవేనం పర్యాటకులతో రద్దీగా కనిపించింది. అలాగే తాజంగి జలాశయం వద్ద పర్యాటకులు సాహస క్రీడల్లో పాల్గొనేందుకు పోటీపడ్డారు. సాయంత్రం వరకు లంబసింగి పరిసర ప్రాంతాలు పర్యాటకులతో సందడిగా కనిపించాయి. అలాగే యర్రవరం జలపాతానికి సైతం పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. చాపరాయి జలవిహారిలో..డుంబ్రిగుడ:

# అనంత ఘటన విచారణపై మంత్రి సంధ్యారాణి కీలక ఆదేశాలు



**నమస్తే హైదరాబాద్ :** అనంతపురంలో పసిబిడ్డ మృతిపై విచారణకు ఏపీ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం ఐసీడీఎస్ శిశు గృహంలో పసికందు మృతి చెందిన ఘటనపై మంత్రి సంధ్యారాణి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శిశు గృహ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పసిబిడ్డ చనిపోయారనే వార్తలపై మంత్రి సమగ్ర విచారణకు ఆదేశించారు. సిబ్బంది మధ్య వివాదాల కారణంగా బిడ్డకు పాలు పట్టకపోవడమే మృతికి కారణమనే ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని హుకుం జారీ చేశారు మంత్రి సంధ్యారాణి. పసిబిడ్డ మృతికి ఆనారోగ్యమే కారణమని సంబంధిత అధికారులు చెబుతున్న నేపథ్యంలో ఈ విషయంపై పూర్తిస్థాయి విచారణ చేయాలని మంత్రి ఆదేశించారు. శిశువు మరణానికి సిబ్బంది, అధికారులు నిర్లక్ష్యం కారణమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిజాలను వెలికి తీయాలని ఐసీడీఎస్ శాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. పిల్లల సంరక్షణలో నిర్లక్ష్యం చూపిన వారిని ఉపేక్షించబోమని మంత్రి సంధ్యారాణి వార్నింగ్ ఇచ్చారు.

# అదీ నారా లోకేష్ అంటే.. నమ్మలేక షాక్ అయిన యువతి!

**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటారనేదీ తెలిసిన సంగతే. సోషల్ మీడియా ద్వారా తన దృష్టికి వచ్చే వివిధ అంశాలపై సత్వరమే స్పందిస్తూ ఉంటారాయన. మంగళగిరిలోని నివాసంలో ప్రజాదర్బార్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూనే.. మరోవైపు సామాజిక మాధ్యమాల ద్వారా తన దృష్టికి వచ్చే అంశాలపైనా చర్యలు తీసుకుంటూ ఉంటారు. మరీ ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సంబంధించిన విషయాల్లో ప్రత్యేక చొరవ చూపుతుంటారు నారా లోకేష్. తాజాగా ఓ అభిమాని విషయంలో జరిగిన ఈ ఘటన నారా లోకేష్ విలక్షణ వ్యక్తిత్వాన్ని చాటి చెప్తోంది. అభిమానులు, కార్యకర్తల పట్ల నారా లోకేష్ శ్రద్ధను తెలియజేస్తోంది.

దీనికి సంబంధించిన విషయానికి వస్తే.. నారా లోకేష్ ఎన్నికలకు ముందు యువగళం పాదయాత్ర నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ యువగళం పాదయాత్ర ద్వారా విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు ఇలా అన్ని వర్గాల వారికీ చేరువ కాగలిగారు నారా లోకేష్. మరీ ముఖ్యంగా యువతకు దగ్గరయ్యారు. వారి సమస్యలను తెలుసుకుంటూ తాము అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామని భరోసా ఇస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలోనే విజయవాడలో యువగళం పాదయాత్ర జరిగినప్పుడు



భవానీ ( భవ్య) అనే యువతి నారా లోకేష్ అభిమానిగా మారిపోయింది. అప్పటికే టీడీపీ అభిమానిగా ఉన్న భవ్య..పాదయాత్రకు లభించిన స్పందన చూసి లోకేష్ అభిమానిగా మారింది.

# హక్కు కాదు, అర్హత మాత్రమే.. కారుణ్య నియామకాలపై ఏపీ హైకోర్టు సంచలన తీర్పు




**నమస్తే హైదరాబాద్ :** కారుణ్య నియామకం హక్కు కాదని.. అది అర్హత మాత్రమేనంటూ ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రి చనిపోయిన చాలా ఏళ్ల తర్వాత కారుణ్య నియామకం కోరిన ఒక వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు వెల్లడించింది. కారుణ్య నియామకం కోసం దరఖాస్తు చేయడంలో, తిరస్కరణను సవాల్ చేయడంలో జరిగిన తీవ్ర జాప్యాన్ని కోర్టు తప్పుపట్టింది. ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న తండ్రి 1999లో చనిపోతే.. కుమారుడు 2009లో కారుణ్య నియామకం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు 2009లోనే ఆ దరఖాస్తును తిరస్కరించగా.. ఆ తిరస్కరణపై ఎనిమిదేళ్ల తర్వాత.. అంటే 2017లో హైకోర్టులో సవాల్ చేశారు. హైకోర్టు ధర్మాసనం ఈ తీవ్ర జాప్యాన్ని తప్పుపట్టింది. పిటిషనర్ ఈ జాప్యానికి సరైన కారణాలు చెప్పలేదని ఆక్షేపించింది. ఉద్యోగి చనిపోయి చాలా ఏళ్లు గడిచాక చేసిన అభ్యర్థనలను అనుమతించలేమని కోర్టు తేల్చిచెప్పింది. కారుణ్య నియామకం కింద ఆ వ్యక్తిని నియమించమని 2021 ఫిబ్రవరిలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును ధర్మాసనం రద్దు చేసింది. జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు, జస్టిస్ టీసీడీ శేఖర్‌లతో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ తీర్పు ఇచ్చింది కుటుంబానికి ఆకస్మిక ఆర్థిక సహాయం కోసమే ఈ కారుణ్య నియామకాలని ఏపీ హైకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. ఉద్యోగి చనిపోయినప్పుడు లేదా శాశ్వత అంగవైకల్యం వచ్చినప్పుడు కుటుంబానికి ఆదాయం ఆగిపోతుంది. అప్పుడు కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడకూడదు. ఈ ఉద్దేశంతోనే కారుణ్య నియామక పథకాన్ని తెచ్చారని వ్యాఖ్యానించింది. ఈ నియామకాల విషయంలో నిబంధనలు, మార్గదర్శకాలు తప్పకుండా పాటించాలని.. వాటికి విరుద్ధంగా వ్యవహరించడానికి వీల్లేదని హైకోర్టు చెప్పింది. ఒక సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును హైకోర్టు ధర్మాసనం రద్దు చేసింది.చిత్తూరు జిల్లాలో వీఏవోగా పనిచేస్తున్న రాజేంద్ర పిళ్లై 1999లో చనిపోయారు. ఆయన కుమారుడు ఉదయ్‌కిరణ్ తనకు ఉద్యోగం ఇవ్వాలంటూ 2009లో కారుణ్య నియామకం కోసం అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఉదయ్‌కిరణ్ దరఖాస్తును అధికారులు తిరస్కరించారు. అయితే ఆయన 2017లో హైకోర్టును ఆశ్రయించారు.. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ జడ్జి పిటిషనర్‌కు ఉద్యోగమిచ్చే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని 2021లో తీర్పు ఇచ్చారు. సింగిల్ జడ్జి తీర్పును రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి, చిత్తూరు జిల్లా కలెక్టర్ అప్పీల్ చేశారు. తాజాగా ఈ పిటిషన్‌పై హైకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. ఒకవేళ ఎవరైనా ఉ ద్యోగి చనిపోతే ఏడాదిలోపు దరఖాస్తు చేసుకోవాలని నిబంధనలు చెబుతున్నాయని ప్రభుత్వం తరఫున లాయర్ కోర్టుక తెలిపారు. కుమారుడు మేజర్ అయ్యాక 2009లో దరఖాస్తు చేశారని.. సింగిల్ జడ్జి ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. దీంతో ధర్మాసనం పిటిషనర్ జాప్యానికి కారణాలు చెప్పలేదంటూ సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసింది.

# అమరావతిలో కొత్తగా 4స్టార్ హోటల్.. రూ.275 కోట్లతో 150 గదులు, శంకుస్థాపన పూర్తి

**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయి. దీనికి తోడు పలు సంస్థలు, బ్యాంకులు, హోటల్స్ కూడా రాజధానిలో కార్యాలయాలు ప్రారంభించే దిశగా అడుగులు వేశాయి. ఇటీవల బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రికి భూమిపూజ చేశారు. అలాగే, వరుణ్ గ్రూప్ ఒక స్టార్ హోటల్, కన్వెన్షన్ సెంటర్‌కు కూడా శంకుస్థాపన చేసింది. తాజాగా అమరావతిలో మంజీర హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.. 'హాలిడే ఇన్' 4 స్టార్ హోటల్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జి.యోగానంద్ యోగానంద్ దంపతులు అమరావతిలోని సీఆర్డీఏ కార్యాలయం దగ్గర ఈ హోటల్‌కు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో అమరావతిలో పెట్టుబడులు పెడుతున్నామని యోగానంద్ తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతో అమరావతిలో పెట్టుబడులు పెడుతున్నామన్నారు యోగానంద్. సారథ్యంలో అమరావతి ప్రపంచంలోనే అద్భుత గ్రీన్ ఫీల్డ్ నగరంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇటు మంజీర గ్రూప్ ఇప్పటికే హైదరాబాద్, రాజమహేంద్రవరంలో హోటళ్లను నడుపుతోంది. ఈ 'హాలిడే ఇన్' హోటల్‌ను రూ.275 కోట్లతో నిర్మిస్తారు.. దీనికి సీఆర్డీఏ రెండు ఎకరాల భూమిని కేటాయించింది. ఈ కొత్త హోటల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరగా అనుమతులు ఇచ్చిందని యోగానంద్ తెలిపారు. మొదటి దశలో 150 గదులను పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.అమరావతిలో కూటమి ప్రభుత్వం త్వరలో భారీ కార్యక్రమం చేపట్టబోతోంది. ఒకే రోజు, ఒకేసారి 12 బ్యాంకుల రాష్ట్ర ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేస్తారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. దీనివల్ల రాజధానిలో ఆర్థిక పనులు వేగంగా పెరుగుతాయని భావిస్తున్నారు. ఉద్దండరాయునిపాలెం వద్ద వివిధ బ్యాంకుల కార్యాలయ భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక బ్యాంక్




కార్యాలయాలు లేవు.. ప్రస్తుతం విజయవాడలోని ప్రాంతీయ కార్యాలయాల నుండి పనిచేస్తున్నాయి. 2019కు ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎన్10 రోడ్డు వద్ద బ్యాంకుల కోసం స్థలాలను కేటాయించింది. ఇప్పుడు బ్యాంకర్లు నిర్మాణ పనులను ప్రారంభించడానికి సిద్ధమవుతున్నారు.ఈ స్థలాలను గతంలోనే కేటాయించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 3 ఎకరాలు ఇచ్చారు. ఆప్కాబ్‌కు 2 ఎకరాలు కేటాయించారు. కెనరా బ్యాంకు, %ఖదీ×%, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంకు వంటి వాటికి 25 సెంట్లు చొప్పున ఒకేచోట స్థలాలు దక్కాయి. ఒక ప్రధాన కార్యాలయాన్ని కూడా నిర్మిస్తారు. అది 14 అంతస్తులు, లక్ష చదరపు గజాల విస్తీర్ణంతో ఉంటుంది. ప్రస్తుతం కేటాయించిన భూములను శుభ్రం చేసి, చుట్టూ కంచెలు వేశారు. బ్యాంకర్లు ఇప్పుడు శంకుస్థాపన చేసి, నిర్మాణ పనులు మొదలుపెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# సినిమా



## అప్పట్లో టీవీ యాంకర్.. ఇప్పుడు కోట్లకు మహారాణి..

నెట్టింట సినిమా హీరోయిన్స్ కు సంబంధించిన ఫోటోలు వైరల్ అవ్వడం సర్వసాధారణం.. స్టార్ హీరోయిన్స్ కు సంబంధించిన ఫోటోలను అభిమానులు తెగ షేర్ చేస్తూ ఉంటారు. అలాగే హీరోయిన్స్ కు సంబంధించిన చిన్న నాటి ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక పైన కనిపిస్తున్న చిన్నారిని చూశారా.? ఈ ఫోటోలో తండ్రితో కలిసి కనిపిస్తున్న క్యూట్ గర్ల్ ఎదుగుతూ.. సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. ఈ భామ సౌత్ సినిమాల్లో పవర్ ఫుల్ హీరోయిన్ గా మారిపోయింది. ఒకదాని తర్వాత ఒకటి అద్భుతమైన పాత్రలు చేస్తూ స్టార్ గా రాణిస్తుంది. అత్యధిక పారితోషికం తీసుకునే సౌత్ నటీమణులలో ఆమె ఒకరు. తెలుగు తమిళ్ సినిమాలతో పాటు ఇటీవలే బాలీవుడ్ లోకి కూడా అడుగు పెట్టింది. రీసెంట్ గా ఆమె నటించిన సినిమా ఏకంగా 1000కోట్లకు పైగా వసూల్ చేసి రికార్డ్ క్రియేట్ చేసింది. ఇంతకు ఆ చిన్నారి ఎవరంటే..పై ఫోటోలో కనిపిస్తున్న చిన్నారి మరెవరో కాదు ప్రముఖ హీరోయిన్ నయనతార. సూపర్ స్టార్స్ లిస్ట్ లో నయనతార ఒకరు. ఈ స్టార్ హీరోయిన్ కు లేడీ సూపర్ స్టార్ అనే బిరుదు ఉంది. బాలీవుడ్‌లోనూ ఈ బ్యూటీకిడిమాండ్ పెరిగింది. షారుఖ్ 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది ఈ అమ్మడు. తొలి సినిమాతోనే బాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంది. ఈ ఆముద్దుగుమ్మ చిన్నప్పటి ఫోటో ఇప్పుడు వైరల్ అవుతుంది. నయనతార అసలు పేరు డయానా మరియం కురియన్. 2003లో 'మనసీనక్కరే' అనే మలయాళ చిత్రంతో సినీ ప్రయాణం మొదలుపెట్టింది. మలయాళంలో కొన్ని సినిమాలు చేసిన తర్వాత తెలుగు, తమిళ చిత్రాల వైపు అడుగులేసింది. 'అయ్యా' ఆమె తొలి తమిళ చిత్రం. 2011లో 'శ్రీరామరాజ్యం' సినిమాలో ఆమె నటనకుగాను ఫిలింఫేర్ అవార్డు ఆడుకుంది. 2011కి ముందు నయనతార క్రిస్టియన్. 2011లో క్రిస్టియన్ మతాన్ని విడిచిపెట్టి హిందూ మతాన్ని స్వీకరించింది.స్టార్ కొరియోగ్రాఫర్ ప్రభుదేవ్‌ను పెళ్లి చేసుకునేందుకే ఆమె హిందూ మతంలోకి మారిందని అప్పట్లో పెద్ద చర్చ నడిచింది. కానీ వారి బంధం ఎక్కువ కాలం నిలవలేకపోయింది. నయనతార 2022లో దర్శకుడు విఘ్నేష్ శివన్‌ని పెళ్లాడింది. ఆ తర్వాత సరోగసీ ద్వారా ఇద్దరు తల్లిదండ్రులు అయ్యారు. వీరికి కవలలు. ప్రస్తుతం సౌత్ లో అత్యంత రెమ్యునరేషన్ తీసుకుంటుంది నయనతార. ఒక్కో సినిమాకు 20 నుంచి 25 కోట్ల రూపాయలు వసూల్ చేస్తుంది. అలాగే ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ లిస్ట్‌లో దాదాపు 200 కోట్ల నికర విలువ కలిగిన ఏకైక సౌత్ నటిగా నయనతార నిలిచింది.





## వర్షాకాలం ఈ 'టీ' తాగితే.. రోగాలు రావు..! లాభాలు మిరాకిలే..

వర్షాకాలంలో రోగనిరోధక శక్తిని పెంచడంతో సహా అనేక ప్రయోజనాలను అందిస్తుంది. బెల్లం తక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. వర్షాకాలంలో బెల్లం టీ తాగడం వల్ల మీ రోగనిరోధక శక్తి బలపడుతుంది. బెల్లం యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. వ్యాధితో పోరాడటానికి సహాయపడే ముఖ్యమైన ఖనిజాలను కలిగి ఉంటుంది. బెల్లం టీ జలుబు, దగ్గును నయం చేయడంలో సహాయపడుతుంది. బెల్లం, అల్లం కలయిక టీని ఆరోగ్యకరంగా చేస్తుంది. బెల్లం టీ తాగడం వల్ల జలుబు, ఫ్లూ ప్రమాదాన్ని తగ్గించవచ్చు.బెల్లం కేవలం తీపి పదార్థం మాత్రమే కాదు. ఇది పోషకాల నిల్వ. శుద్ధి చేసిన చక్కెరలో ఖాళీ కేలరీలు ఉంటాయి. బెల్లం ఇనుము, మెగ్నీషియం, పొటాషియం, కాల్షియం కలిగి ఉంటుంది. తీపిని ఆస్వాదించాలనుకునే వారికి, అవసరమైన ఖనిజాలను పొందాలనుకునే వారికి ఇది ఒక గొప్ప ఎంపిక. శుద్ధి చేసిన చక్కెరను ఒక నెల పాటు మానేసి బెల్లం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. బెల్లం జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

బెల్లం టీ శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో కూడా సహాయపడుతుంది. రోజుకు ఒకటి లేదా రెండుసార్లు బెల్లం టీ తాగడం వల్ల శరీరం నుండి మలినాలను బయటకు తరిమేస్తుంది. వర్షాకాలంలో జలుబు పెరిగితే, మీ శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి బెల్లం టీ కూడా తాగవచ్చు. బెల్లం టీకి కడుపు సమస్యలను తగ్గించే శక్తి ఉంది. జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది.బెల్లం తినడం వల్ల శరీరంలోని విష వ్యర్థాలను బయటకు పంపి శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉన్న బెల్లం రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహిస్తుంది. బెల్లం రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు శుద్ధి చేసిన చక్కెరకు బదులుగా బెల్లంను మితంగా తీసుకోవాలి. బెల్లం నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తుంది. చక్కెర పెరుగుదలను నివారిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే బెల్లం తినడం వల్ల బరువు తగ్గడం సులభం అవుతుంది.



ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ.. అల్లం ఎక్కువగా తీసుకోవడం వల్ల.. శరీరానికి హాని కలిగించే దుష్ప్రభావాలు కలుగుతాయి. అధికంగా అల్లం తీసుకోవడం వల్ల కడుపు పొరకి చికాకు కలిగిస్తుంది. ఎసిడిటీనని పెంచుతుంది. దీని వలన అసౌకర్యం లేదా గుండెల్లో మంట వస్తుంది. అల్లం గర్భిణీలను లేదా పుట్టబోయే బిడ్డని ఎఫెక్ట్ చేస్తుంది. కాబట్టి, అల్లం తగ్గించి తినడం, వైద్యుల సలహాతోనే తీసుకోవడం మంచిది. అల్లంలో ఫైబర్, పొటాషియం, కాపర్, మెగ్నీషియం, మాంగనీస్ వంటి ఆరోగ్యకరమైనవి అనేక పోషకాలు ఉన్నాయి. అల్లం జలుబు దగ్గు నుండి ఉపశమనం కలిగించడమే కాకుండా అనేక అనారోగ్య సమస్యలను నివారిస్తుంది. ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ.. అల్లం ఎక్కువగా తీసుకోవడం వల్ల.. శరీరానికి హాని కలిగించే దుష్ప్రభావాలు కలుగుతాయి. అధికంగా అల్లం తీసుకోవడం వల్ల కడుపు పొరకి చికాకు కలిగిస్తుంది. ఎసిడిటీనని పెంచుతుంది. దీని వలన అసౌకర్యం లేదా గుండెల్లో మంట వస్తుంది.

అల్లం అధికంగా తీసుకోవడం వల్ల బీపీ, రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గవచ్చు. ఇది కొందరికి ప్రమాదకరంగా మారుతుంది. అల్లం ఎక్కువగా తింటే గొంతులో గరగర, మంట లేదా మంటగా అనిపించవచ్చు. కొంతమంది అల్లం ఎక్కువగా తీసుకుంటే అలెర్జీ వస్తుంది. చర్మంపై చికాకు, ఎరుపు లేదా దురద వంటివి వస్తాయి. గర్భిణులు అల్లం తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. ఎందుకంటే అధికంగా తీసుకోవడం వల్ల గర్భధారణ సమయంలో ప్రమాదాలు ఏర్పడవచ్చు.

గర్భిణీలు అల్లం ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తస్రావం పెరుగుతుంది. హార్మోన్ల మార్పులు కూడా ఉంటాయి. అల్లం ఇతర సమస్యలకి కూడా కారణమవుతుందని డాక్టర్ చెబుతున్నారు. అల్లం గర్భిణీలను లేదా పుట్టబోయే బిడ్డని ఎఫెక్ట్ చేస్తుంది. కాబట్టి, అల్లం తగ్గించి తినడం, వైద్యుల సలహాతోనే తీసుకోవడం మంచిది.

## 8 ఫోర్లు, 7 సిక్స్‌లు.. తుఫాన్ సెంచరీతో చెలరేగిన ప్రీతిజింటా ప్లేయర్..

కాన్పూర్‌లో ఇండియా ఏ వర్సెస్ ఆస్ట్రేలియా ఏ మధ్య అనధికారిక మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో ఇప్పటికే రెండు మ్యాచ్‌లు జరిగాయి. రెండు జట్లు ఒక్కొక్క మ్యాచ్ గెలిచాయి. కాబట్టి, ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు సిరీస్‌ను గెలుచుకుంటుంది. ఈ మూడవ మ్యాచ్‌లో, మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 316 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన యువ బ్యాట్స్‌మన్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్ భారత జట్టు తరపున అద్భుతమైన సెంచరీ సాధించాడు. ప్రభ్‌సిమ్రాన్ సింగ్ కేవలం 66 బంతుల్లోనే సెంచరీ సాధించి విధ్వంసకర ప్రదర్శన ఇచ్చాడు.మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో చివరి మ్యాచ్ ఆదివారం, అక్టోబర్ 5న కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్ స్టేడియంలో జరిగింది. కెప్టెన్ జాక్ ఎడ్వర్డ్స్ తుఫాన్ ఇన్నింగ్స్ తో ఆస్ట్రేలియా ఏ 316 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ప్రతిస్పందనగా, అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ టీమ్ ఇండియాకు ఇన్నింగ్స్‌ను ప్రారంభించి తుఫాన్ ఆరంభాన్ని ఇచ్చారు.

**38 బంతుల్లో అర్ధ సెంచరీ, 66 బంతుల్లో సెంచరీ..**

ఈ జోడీ టీమిండియా తరపున 83 పరుగుల అద్భుతమైన ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. కానీ అభిషేక్ సహకారం కేవలం 22 పరుగులు మాత్రమే. ఇంతలో, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ కేవలం 38 బంతుల్లోనే అర్ధ సెంచరీని చేరుకున్నాడు. ఇక్కడి నుంచి తన బ్యాటింగ్ ఆర్డర్‌ను మార్చుకున్న ప్రభ్‌సిమ్రాన్ కేవలం 66 బంతుల్లోనే సెంచరీ సాధించాడు.

**బౌండరీలు, సిక్సర్ల వర్షం..**

ప్రభ్‌సిమ్రాన్ తన ఆరవ లిస్ట్ ఏ సెంచరీని బౌండరీతో పూర్తి చేసుకున్నాడు. అయితే, సెంచరీ తర్వాత ప్రభ్‌సిమ్రాన్ ఇన్నింగ్స్ పెద్దగా కొనసాగలేదు. చివరికి అతను 68 బంతుల్లో 102 పరుగులు చేసి నిష్క్రమించాడు. తన సెంచరీ ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, 7 సిక్సర్లు బాదాడు. ప్రభ్‌సిమ్రాన్ అవుట్ అయ్యే సమయానికి, జట్టు స్కోరు 145. ప్రభ్‌సిమ్రాన్ ఒంటరిగా 102 పరుగులు చేశాడు. రియాన్ పరాగ్ 62, శ్రేయాస్ అయ్యర్ 62 పరుగులతో కీలక ఇన్నింగ్స్ కారణంగా భారత జట్టు ఈ మ్యాచ్ లో ఘన విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్ ల సిరీస్ ను 2-1 తేడాతో దక్కించుకుంది.



## ఇకపై అవి చెల్లవా? పూర్తి వాస్తవాలు ఇవిగో..

ఇండియాలో మొట్టమొదటి పది రూపాయల నాణెం 2005 లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసింది. దీనిని 2006 లో ప్రజలకు విడుదల చేశారు. ఇది దేశంలో మొట్టమొదటి ద్విలోహ నాణెం. ఎందుకంటే దీనిని కోర్ రాగి-నికెల్ మిశ్రమంతో తయారు చేశారు. బయటి భాగం అల్యూమినియం, లోపలి భాగం కాంస్యంతో తయారు చేశారు. ఈ నాణెం బరువు 7.71 గ్రాములు, వ్యాసం 27 మిల్లీమీటర్లు. దీనిని ప్రవేశపెట్టినప్పటి నుండి కనీసం 14 డిజైన్లు విడుదలయ్యాయి. ప్రజల అవసరాలను తీర్చడానికి రిజర్వ్ బ్యాంక్ తరచుగా కొత్త డిజైన్లను ప్రవేశపెడుతుంది. డిజైన్లు మారినప్పటికీ, అన్ని నాణేలు చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయి. జూలై 2011లో భారత ప్రభుత్వం అధికారికంగా రూపాయి చిహ్నాన్ని (?) ప్రవేశపెట్టింది.

2011కి ముందు ముద్రించిన పాత నాణేలపై ఈ చిహ్నం కనిపించదు. అదే సమయంలో ఈ మార్పు గురించి కొన్ని పుకార్లు వ్యాపించడం ప్రారంభించాయి. కొంతమంది వ్యక్తులు, వ్యాపారవేత్తలు ఈ పాత నాణేలను తీసుకోవడం మానేశారు. ఇది ఈ కరెన్సీ గురించి ప్రజలలో గందరగోళానికి దారితీసింది. పెద్ద నోట్ల రద్దు సమయంలో పాత నాణేలు తిరిగి మార్కెట్లోకి వచ్చాయి. అప్పుడే కొన్ని పుకార్లు కూడా వెలుగులోకి వచ్చాయి. రిజర్వ్ బ్యాంక్ పాత పది రూపాయల నాణేలను రద్దు చేసిందని పుకార్లు వచ్చాయి. కానీ అది పూర్తిగా తప్పు. ఇలాంటి అపోహలను తొలగించేందుకు రిజర్వ్ బ్యాంక్ అనేక ప్రకటనలు జారీ చేసింది. రూపాయి చిహ్నంతో ఉన్నా లేకపోయినా అన్ని పది రూపాయల నాణేలు చెల్లుబాటు అవుతాయని రిజర్వ్ బ్యాంక్ స్పష్టంగా పేర్కొంది.ప్రస్తుతం మన మార్కెట్లో నాలుగు రకాల పది రూపాయల నాణేలు ఉన్నాయి. అవన్నీ చెల్లుబాటు అవుతాయి. కొంతమంది పుకార్లను వ్యాప్తి చేస్తూ, ప్రజలలో, వ్యాపారులలో గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. దీని కారణంగా కొంతమంది 10 రూపాయల నాణెం కొనడం పూర్తిగా మానేశారు. వాస్తవానికి ఈ నాణెం చాలా కాలంగా చెలామణిలో ఉన్నందున, పాత, కొత్త డిజైన్లు రెండూ ఒకేసారి మార్కెట్లో ఉండటం సాధారణం. ఈ పది రూపాయల నాణెం చట్టబద్ధమైనది. కాబట్టి, ఈ నాణెంను మీరు లేదా మీ చుట్టూ ఉన్నవారు అంగీకరించడానికి నిరాకరించవద్దు. తప్పుడు పుకార్లను నమ్మవద్దు. రిజర్వ్ బ్యాంక్ అందించే అధికారిక సమాచారాన్ని మాత్రమే గుర్తుంచుకోండి.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..